# జిల్లా కలెక్టర్‌ను కలిసిన నూతన డిఎం అండ్ హెచ్ ఓ



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 10, (ప్రజా జ్యోతి)** నూతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణిగా డా. పి. సా ధన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బుధవారం కలెక్ట ర్ క్యాంపు కార్యాలయంలో జి ల్లా కలెక్టర్ రాజర్షి షా ను మ ర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ, వైద్య శాఖ కార్యకలాపాలు, రోగులకు నాణ్యమైన వైద్యసే వలు అందేలా తన వంతు కృ షి చేస్తూ, సమర్థవంతంగా వి ధులను నిర్వహించాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, అదనపు వైద్యారోగ్య శాఖ అధికారి మనోహర్, డా. నరేం దర్ రాథోడ్ తదితరులు పా ల్గొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
గురువారం 11 జూన్ 2026 పేజీలు : 8


# కాలగర్భంలో సీసీఐ

## రూ.42 కోట్లకు స్క్రాప్ టెండర్

## పరిశ్రమ ప్రారంభించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం

## సిమెంట్ పరిశ్రమ కూల్చివేత పనులు ముమ్మరం



**ఆదిలాబాద్**

ఆదిలాబాద్ జిల్లాకు తలమానికంగా నిలిచిన మూతపడిన సిమెంటు పరిశ్రమ కూల్చివేత పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం పరిశ్రమలో ఇనుము(స్క్రాప్)ను టెండర్ నిర్వహించగా రూ.42 కోట్లకు దక్కించుకున్న కంపెనీ కూల్చివేత పనులను వేగంగా చేపడుతున్నది. యంత్రాలు తుప్పుపట్టడంతో వాటిని తీసుకుపోవడానికి భారీ భవనాలను కూల్చివేస్తున్నారు. 100 మీటర్ల ఎత్తులో ఉన్న భారీ ప్యాకింగ్ ప్లాంట్‌ను కూల్చివేశారు. పరిశ్రమతోపాటు బ్యాంకు భవనం, తపాలశాఖ, ఉద్యోగుల నివాసగృహాలను కూల్చివేస్తూ వాటిలోని ఇనుమును తీసుకుంటున్నారు. పనులు జరుగుతున్నందున ఎవరినీ లోనికి అనుమతించకుండా పహారా ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన సిమెంటు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ)ను తిరిగి ప్రారంభించాలంటూ అఖిలపక్షం నాయకులు, ఉద్యోగులు ఆందోళనలు చేసినా ఫలితం లేకుండా పోయింది. ఆదిలాబాద్‌లో 1962లో ప్రారంభమైన సీసీఐ మొదట్లో మంచి లాభాల్లో నడిచింది. తర్వాత క్రమంగా నష్టాల బాట పట్టి 1992లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన ఆర్థిక సంస్కరణలతో ఉత్పత్తి నిలిచి మూతపడి స్థితికి చేరుకున్నది. సిమెంటు పరిశ్రమను పునఃప్రారంభించడానికి అవసరమైన వనరులు ఉన్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం ఫలితంగా తిరిగి ప్రారంభంకాలేదు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాతోపాటు ఇతర మంత్రులు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీసీఐని ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

# ప్రత్యేక పూజలు చేసిన ఆది లాబాద్ ఎమ్మెల్యే



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 10 (ప్రజా జ్యోతి)**

దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ 12 సంవత్సరాలు పూర్తి చేసు కున్న సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ 12 సంవత్సరాలు పూర్తి చేసుకు న్న సందర్భంగా ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ వెంకటేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజా కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ భారత రాజకీ య చరిత్రలో మరో చారిత్రా త్మక మైలురాయిని - మిగతా3లో

# శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆదిలాబాద్ ఎంపీ




**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 10, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ పార్ల మెంట్ స భ్యులు గోడం నగేష్ బుదవా రం తలమడుగు మండలంలో ని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భారత ప్రధాని నరేం ద్ర మోడీ పాలునకు అత్యధిక రోజులు పరిపాలించిన సంద ర్భంగా దేశవ్యాప్తంగా బుధ వారం పూజా - మిగతా3లో

## శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆదిలాబాద్ ఎంపీ

-మొదటిపేజీ తరువాయి



కార్యక్రమాలు చేసిన సందర్భంగా బుధ వారం ఎంపి కూడా పూజలు నిర్వ హించా రు. ఈ సందర్భం గా దేశ ప్రధాని నరేంద్ర మోదీ మరెన్నో కాలంగా ప్రజలకు సే వా చేయాలని దేవుడు వారికి మరింత శక్తిని ఇవ్వాలని వెంక టేశ్వర స్వామి నీ వేడుకోవ డం జరిగిందని నగేష్ తెలిపా రు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స త్యనారాయణ గౌడ్, స్టేట్ కౌ న్సిల్ సభ్యులు తాటి పెల్లి గం గాధర్ రాజు, సీనియర్ నా యకులు కనపర్తి చంద్రకాంత్, జక్కుల ప్రభాకర్, వామన్ ప టేల్, జీ.వి రమణ మాజీ రై ల్వే బోర్డు మెంబర్, జిల్లా ఉపాధ్యక్షులు బోండ్ల వెంకట స్వామి, బీజేవైఎం మండల అధ్యక్షులు కిరణ్, కుంట నా రాయణ, మండల ఉపాధ్యక్షు లు రావుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు స్వామి, అరుణ్, నారాయణ, సదానందం, స్వామి, ఝరి స ర్పంచ్ కాశీరాం, మహేందర్ యాదవ్ నారాయణరెడ్డి, అ శోక్ శ్రీనివాస్ రెడ్డి, పద్మాకర్ రెడ్డి, భుజంగరావు, ఉత్తం త దితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు చేసిన ఆది లాబాద్ ఎమ్మెల్యే

-మొదటిపేజీ తరువాయి



చేరుకు న్నారని తెలిపారు. ప్రజల ఆశీ ర్వాదంతో వరుసగా ఎన్నికల్లో విజయం సాధిస్తూ, 4,399 రో జుల పదవీకాలంతో జవహర్ లాల్ నెహ్రూ ఎన్నికైన ప్రధాన మంత్రి పదవీకాల రికార్డును అధిగమించడం దేశానికి గర్వ కారణమని పేర్కొన్నారు. గత 12 సంవత్సరాల కాలంలో పే దలు, రైతులు, మహిళలు, యువత, చిన్న వ్యాపారుల సంక్షేమం కోసం అనేక విప్లవా త్మక పథకాలను కేంద్ర ప్రభు త్వం అమలు చేసిందని అ న్నారు. ప్రధాన్ మంత్రి జనధ న్ యోజన, పీఎం కిసాన్ స మ్మాన్ నిధి, స్వచ్ఛ భారత్ మి షన్ ద్వారా మరుగుదొడ్ల ని ర్మాణం, ఆయుష్మాన్ భారత్, పీఎం విశ్వకర్మ, పీఎం స్వనిధి, పీఎం గరీబ్ కళ్యాణ్ యోజన, పీఎం ఫసల్ బీమా యోజన, ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజ న, జల్ జీవన్ మిషన్ వంటి పథకాల ద్వారా కోట్లాది మం ది ప్రజలు లబ్ధి పొందారని తెలిపారు. ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ నిర్మూలన, జీ ఎస్టీ (ఒకే దేశం -- ఒకే పన్ను), మేక్ ఇన్ ఇండియా, అగ్నిపథ్ పథకం వంటి కీలక నిర్ణయా లతో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తు న్నారని కొనియాడారు. ఈ కా ర్యక్రమంలో బీజేపీ జిల్లా అ ధ్యక్షులు బ్రహ్మానంద్, హను మాన్లు, జోగు రవి, ఆకుల ప్రవీణ్, నాగేష్, శ్రీకాంత్, సా యి జీవన్, దినేష్ మటోలి యా, మోహన్, శివ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్త లు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్-2002 ఓటర్ల మ్యా పింగ్‌ను విజయవంతం చే యాలి జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 10, (ప్రజా జ్యోతి)** ఎస్ఐఆర్-2002 ఓటర్ల మ్యా పింగ్ ప్రక్రియలో జిల్లా ప్రజలం దరూ భాగస్వాములై విజయ వంతం చేయాలని జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా పిలుపు నిచ్చా రు. తాను కూడా తన ఓటు ను ఎస్ఐఆర్-2002 ఎలక్టో ర ల్ రోల్‌కు విజయవంతంగా మ్యాపింగ్ చేసుకున్నట్లు తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2002లో నిర్వ హించిన ప్రత్యేక సర్వే (ఎస్ఐ ఆర్) సమయంలో తనకు ఓ టు హక్కు లేకపోవడంతో, అ ప్పట్లో బీహార్‌లో నమోదైన త న తండ్రి ఓటరు వివరాలను కేంద్ర ఎన్నికల సంఘం వెబ్ సై ట్‌లోని 'సెర్చ్ బై ఎలెక్టర్ నేమ్' సదుపాయం ద్వారా కేవలం ఐదు ప్రాథమిక వివరాలు న మోదు చేసి సులభంగా గుర్తిం చానన్నారు. అనంతరం బీ ఎల్ ఓ యాప్ ద్వారా మ్యా పింగ్ ప్రక్రియను పూర్తి చేసిన ట్లు వివరించారు. ఈ ప్రక్రియ చాలా సులభమని, తెలంగా ణలో పాత ఓటరు నమోదు ఉన్నవారు రాష్ట్ర ప్రధాన ఎన్ని కల అధికారి వెబ్‌సైట్ ద్వారా కూడా ఎస్ఐఆర్-2002 వివ రాలను తెలుసుకోవచ్చని సూ చించారు. ముఖ్యంగా ఆదిలా బాద్ పట్టణం, మావల ప్రాం తాల ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఓటర్ల మ్యాపింగ్‌కు ఈ నెల 24 వరకు గడువు ఉందని, అనంతరం జూన్ 25 నుంచి బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేసే ప్రక్రియ చేపడ తారని తెలిపారు. గడువు లో పు అర్హులైన ప్రతి ఓటరు తన వివరాలను మ్యాపింగ్ చేసు కొని ఎన్నికల ప్రక్రియలో భాగ స్వామి కావాలని కలెక్టర్ విజ్ఞ ప్తి చేశారు.

# దేశ చరిత్రలో మహిళా సాధి కారతకు తెలంగాణ ప్రభు త్వం కొత్త దిశ నిర్దేశించింది





**ఆదిలాబాద్ బ్యూరో,జూన్ 10 (ప్రజా జ్యోతి)**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం మహి ళా సాధికారత దిశగా దేశానికే ఆదర్శంగా నిలిచే కార్యక్రమా లను అమలు చేస్తోందని రా ష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శా ఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తె లిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడమే కాకుండా, వారి ని ఆర్టీసీ బస్సుల యజమాను లుగా తీర్చిదిద్దిన ఘనత తె లంగాణ ప్రభుత్వానిదేనని మంత్రి పేర్కొన్నారు. మహిళా శక్తి పథకం కింద మండల మ హిళా సమాఖ్య లు తమ సొం త నిధులైన రూ.199.08 కోట్ల పెట్టుబడితో 553 టిజిఎస్ ఆ ర్ టి సి బస్సులను కొనుగోలు చేసి సంస్థకు అద్దెకు ఇవ్వడం మహిళల ఆర్థిక స్వావలంబ నకు, సమిష్టి శక్తికి ప్రతీకగా ని లిచిందన్నారు. ఒకప్పుడు రుణాల కోసం ఎదురుచూసిన స్వయం సహాయక సంఘాల మహిళలు నేడు ఆస్తుల య జమానులుగా, పెట్టుబడి దా రులుగా ఎదగడం తెలంగాణ ప్రభుత్వ మహిళా సాధికారత విధానాలకు నిదర్శనమని మంత్రి తెలిపారు. ఒక్కో బ స్సుకు నెలకు రూ.69,468 అద్దె లభిస్తుండగా, మొత్తం 553 బస్సుల ద్వారా ప్రతి నెల రూ.3.84 కోట్ల ఆదాయం మహిళా సమాఖ్యలకు అందు తోందన్నారు. ఇప్పటివరకు రూ.20.34 కోట్ల అద్దె ఆదా యం మహిళా సంఘాలకు చేరడం ఈ పథకం విజయా న్ని స్పష్టంగా చాటుతోందని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వా రా మహిళలు కేవలం లబ్ధి దా రులుగా కాకుండా ఆర్థిక వ్యవ స్థలో భాగస్వాములు, ఆస్తుల యజమానులు, ఆదాయ సృ ష్టికర్తలుగా మారుతున్నారని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కూడా ఈ పథకం ఎంతో దో హదపడుతోందన్నారు. మహాలక్ష్మి పథకం విజయవంతమై న అమలులో ఈ బస్సులు కీలక పాత్ర పోషిస్తున్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యా ప్తంగా మహిళలకు ఉచిత బ స్సు ప్రయాణ సౌకర్యం కల్పిం చడంతో ఇప్పటివరకు 315 కోట్లకు పైగా మహిళా ప్రయా ణికులు లబ్ధి పొందారని చె ప్పారు. ఈ పథకం ద్వారా మ హిళలు సుమారు రూ.10,95 0 కోట్ల ప్రయాణ వ్యయాన్ని ఆదా చేసుకోగలిగారని పేర్కొ న్నారు. మహిళలు ఆదా చేసు కున్న ఈ మొత్తాన్ని కుటుంబ అవసరాలు, పిల్లల విద్య, ఆ రోగ్యం, స్వయం ఉపాధి,చిన్న వ్యాపారాల కోసం వినియోగి స్తున్నారని మంత్రి వివరించా రు. మహిళల చేతిలో మిగిలే ప్రతి రూపాయి కుటుంబ అభి వృద్ధికి, సమాజ పురోగతికి దోహదపడుతుందని అన్నా రు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మహిళా సమాఖ్య లకు మొత్తం 67 బస్సులు కే టాయించబడినట్లు మంత్రి తెలిపారు. ఇందులో ఆదిలా బాద్ 18, మంచిర్యాల 16, కొమురం భీం ఆసిఫాబాద్ 15, నిర్మల్ కి 18 బస్సులు కే టాయించామని చెప్పారు. దీంతో ఆయా జిల్లాల్లో బస్సు ల కొరత తగ్గి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందడంతో పాటు మహిళా సంఘాలు స్థి రమైన ఆదాయ వనరును పొందనున్నాయని మంత్రి పే ర్కొన్నారు. మహిళలను లబ్ధి దారుల నుంచి యజమాను లుగా, భాగస్వాములుగా తీ ర్చిదిద్దడం తెలంగాణ ప్రభు త్వ లక్ష్యం. మహిళా శక్తి పథ కం ఆ దిశగా దేశానికే ఆదర్శం గా నిలిచే విప్లవాత్మక కార్యక్ర మం అని మంత్రి పొన్నం ప్రభా కర్ అన్నారు.

## గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలి: ఎంపీడీవో రాధా రాథోడ్



**ఖానాపూర్ జూన్ 10( ప్రజా జ్యోతి )** గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ గ్రామాల అభివృద్ధిపై పంచాయతీ పాలకవర్గాలు, అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో రాధా రాథోడ్ సూచించారు. మండలంలోని దిలావర్‌పూర్, పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. రానున్న వర్షాకాలంలో పరిశు ద్ధం లోపించకుండా గ్రామాల్లో ప్రజలు వ్యాధి బారిన పడకుండా చర్యలు తీసుకొని పారిశుభ్రత పాటించాలని రాధా అన్నారు

ప్రతి వ్యక్తి ట్రాఫిక్ పై అవగాహన కలిగి ఉండాలి లి

ఎస్ఐ రాహుల్ గైక్వాడ్ వెల్లడి లి

గ్రామాల్లో ప్రగతి పనుల్లో భాగంగా మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా దిలావర్‌పూర్ గ్రామంలో ఎస్సై రాహుల్ గైక్వాడ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు రహదారి భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. మొత్తం పదార్థాలు చూయించి వాహనాలు నడపరాదని మైనర్ బాల బాలికలకు ద్విచక్ర వాహనాలు నడిపించేందుకు ప్రేరేపించరాదని ప్రమాదాలు జరిగితే ఇవి కుటుంబాల్లో తీవ్ర నష్టం వాటిల్లుతుందని చట్టపరంగా చట్టబద్ధంగా రోడ్డు భద్రత వ్యవహారాలను పాటించి ప్రజలు మెలగాలని ఎస్ఐ రాహుల్ గైక్వాడ్ కోరారు ఈ కార్యక్రమంలో సర్పంచులు చింతల మల్లేష్, విజయానంద్, ఎంపీఓ రత్నాకర్ రావు, ఉప సర్పంచ్ ఓరగంటి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## భారీగా పతనం అయిన బంగారం, వెండి ధరలు..

ఇంటర్‌నెట్ డెస్క్: పేద, మధ్య తరగతి వారికి ఇది పండగలాంటి వార్త అనే చెప్పాలి. బంగారం ధరలు భారీగా పతనం అయ్యాయి. ఈ రోజు (బుధవారం) 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై 4,300 రూపాయలు.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారంపై 3,950 రూపాయలు.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారంపై 3,230 రూపాయలు తగ్గింది. గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం ఉదయం 10 గంటల సమయంలో హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం 1,48,860 రూపాయల వద్ద.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,36,450 రూపాయల వద్ద.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,11,640 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది.

**వెండి ధరలు ఇలా..**

ఈ రోజు వెండి ధరలు కూడా భారీగా తగ్గాయి. 100 గ్రాముల వెండిపై 1000 రూపాయలు.. కేజీ వెండిపై 10 వేల రూపాయలు తగ్గింది. గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం ఉదయం 10 గంటల సమయంలో హైదరాబాద్ మార్కెట్‌లో 100 గ్రాముల వెండి 26,000 రూపాయల వద్ద.. కేజీ వెండి 2,60,000 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది.

# ప్రభుత్వ పథకాల అమలులో బ్యాంకుల పాత్ర కీలకం





**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 10, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన లబ్ధిదా రులకు చేరవేయడంలో బ్యాం కుల పాత్ర అత్యంత కీలకమ ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్ప ష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన డీఎల్ఆర్సీ, డీసీసీ సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నా రు. ఈ సందర్భంగా 2026- 2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని కలెక్టర్, ఇతర బ్యాంకింగ్ అధికారుల తో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మే నేజర్ ఉత్పల్ కుమార్ ధామ్ జిల్లా ఆర్థిక ప్రగతిని వివరి స్తూ, ప్రస్తుతం జిల్లాలో మొ త్తం డిపాజిట్లు ?4,961.4 కో ట్లుగా, మొత్తం రుణాలు ?8,0 69.45 కోట్లుగా ఉన్నాయని వెల్లడించారు. అనంతరం కలెక్టర్ రాజర్షి షా పీ ఎం ఎఫ్ ఎం ఈ, పీఎంఈజీపీ, ఎన్ ఎల్ఎం, పీఎం విశ్వకర్మ వంటి ప్రతిష్ఠాత్మక పథకాల పురోగతి పై సుదీర్ఘంగా సమీక్షించారు. వివిధ పథకాల కింద బ్యాంకు ల్లో పెండింగ్‌లో ఉన్న లోన్ ద రఖాస్తులను సత్వరమే పరి ష్కరించి రుణాలు మంజూరు చేయాలని అధికారులను ఆదే శించారు. ముఖ్యంగా మహి ళా స్వయం సహాయక సం ఘాలు (ఎస్‌హెచ్‌జీ) కేవలం సంప్రదాయ వ్యాపారాలకే పరిమితం కాకుండా, సరికొత్త ఇన్నోవేటివ్ ఐడియాలతో ముందుకు వచ్చేలా ప్రోత్స హించాలని, మహిళలను స్వ యం ఉపాధి దిశగా నడి పిం చేందుకు బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. వ్యవసాయ, అనుబంధ రంగాల పురోగతి పై మాట్లాడుతూ, ప్రస్తుతం క్రాప్ లోన్ సీజన్ నడుస్తున్నం దున రుణాల కోసం వచ్చే రై తులను ఇబ్బంది పెట్టకుండా నిబంధనల ప్రకారం సత్వరమే రుణాలు మంజూరు చేయాల ని బ్యాంకు సిబ్బందికి స్పష్టం చేశారు. ఆధునిక వ్యవసా యాన్ని ప్రోత్సహించేలా డ్రోన్ల వినియోగం, రూఫ్ టాప్ సో లార్, ఫుడ్ ప్రాసెసింగ్ యూని ట్ల స్థాపన కోసం కొత్త తరహా రుణాలు అందించాలని పిలు పునిచ్చారు. అలాగే, అటవీ హక్కుల చట్టం కింద పట్టాలు పొందిన రైతులకు కూడా లోన్లు మంజూరు చేసేలా చర్య లు తీసుకోవాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజే శ్వర్, ఆర్‌బీఐ ఏజీఎం రాము లు, నాబార్డ్ డీడీఎం అబ్దుల్ రావూఫ్, ఆర్‌సేటి డైరెక్టర్ మ హ్మద్ గౌస్, వివిధ బ్యాంకుల ఉన్నతాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘణంగా టి పిసిసి ఎస్సీ డిపా ర్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ డా. క వ్వంపల్లి సత్యనారాయణ జ న్మదిన వేడుకలు



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 10 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమి టీ (టిపిసిసి) ఎస్సీ డిపార్ట్మెం ట్ రాష్ట్ర చైర్మన్, మనకొండూ రు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వే డుకలను బుదవారం ఆదిలా బాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కా ర్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎ స్సీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కా ర్యకర్తలు కేక్ కట్ చేసి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కి జన్మదిన శు భాకాంక్షలు తెలి యజేశారు. ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెం ట్ చైర్మన్ పరమేశ్వర్ కోలేట్క ర్ మాట్లాడుతూ, డాక్టర్ క వ్వంపల్లి సత్యనారాయణ సా మాజిక న్యాయం కోసం నిరం తరం పోరాడుతున్న నాయకు డని కొనియాడారు. ఎస్సీ, ఎ స్టీ, బీసీ, మైనారిటీ అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కో సం ఆయన చేస్తున్న కృషి రా ష్ట్ర ప్రజలకు ఆదర్శంగా నిలు స్తోందన్నారు. రాష్ట్ర ఎస్సీ డి పార్ట్మెంట్ చైర్మన్‌గా బాధ్యత లు చేపట్టిన నాటి నుండి గ్రా మ స్థాయి నుండి రాష్ట్ర స్థా యి వరకు పార్టీని బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొ న్నారు. ముఖ్యంగా ఎస్సీ డి పార్ట్మెంట్‌ను క్షేత్ర స్థాయిలో మ రింత బలోపేతం చేస్తూ యు వతకు, విద్యార్థులకు, సామా జిక కార్యకర్తలకు కాంగ్రెస్ పా ర్టీలో అవకాశాలు కల్పిస్తున్నా రని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలైన సామాజిక న్యా యం, సమానత్వం, లౌకికవా దం, రాజ్యాంగ పరిరక్షణ అం శాలను ప్రజల్లోకి తీసుకెళ్ల దం లో డాక్టర్ కవ్వంపల్లి సత్యనా రాయణ అంకితభావంతో ప నిచేస్తున్నారని అన్నారు. డాక్ట ర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ఆ యన చేస్తున్న కృషి అభి నం దనీయమని పేర్కొన్నారు. తె లంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయక త్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అ మలు చేస్తున్న సంక్షేమ, అభి వృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో కి తీసుకెళ్లడంలో ఎస్సీ డిపా ర్ట్మెంట్ కీలకంగా పనిచేస్తోంద ని తెలిపారు. ఇందిరమ్మ ఇం డ్లు, రైతు సంక్షేమ పథకాలు, మహిళా సాధికారత కార్యక్ర మాలు, విద్యార్థి సంక్షేమ పథ కాలు వంటి అనేక ప్రజా సంక్షే మ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసేందుకు పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నాయని వివరిం చారు. రాబోయే రోజుల్లో ఆది లాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్‌ను మరింత బలోపేతం చేస్తామని, మండ ల, గ్రామ స్థాయిలలో కమిటీ లను ఏర్పాటు చేసి పార్టీని ప్ర జలకు మరింత చేరువ చేస్తా మని తెలిపారు. జిల్లాలోని ఎస్సీ వర్గాల సమస్యల పరి ష్కారం కోసం నిరంతరం పో రాటం చేస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హు లైన లబ్ధిదారునికి అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ కి ఆది లాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు సంపూర్ణ ఆరోగ్యంతో, దీర్ఘాయుష్షుతో మరెన్నో సం వత్సరాలు ప్రజాసేవలో కొన సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బో రంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ డి సిసి అధ్యక్షులు సాజిత్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ రెడ్డి , ఆదిలాబాద్ టౌ న్ ప్రెసిడెంట్ కిజార్ పాషా, ఎ స్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కా ర్యదర్శి దుర్గం శేఖర్, మాజీ జడ్పీటీసీ బాబన్న, గుడిహ త్నూర్ మండల అధ్యక్షులు దౌలత్ రావు, డిసిసి కార్యద ర్శి మందాకిని, మనల లింగ న్న, రాహుల్, అశోక్, క్రాంతి కుమార్, సానియ శ్వేత, కాం గ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పా ల్గొన్నారు.

# ఉట్నూర్ ఐటిడిఏలో 2025 బ్యాచ్ ఐఏఎస్ అధికారుల సమీక్ష సమావేశం

**ఇంద్రవెల్లి అమర వీరుల స్థూపం, కేస్లాపూర్ నాగోబా దేవాలయం, కామాయిపేట్ గ్రామ సందర్శన**

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 10, (ప్రజా జ్యోతి)**

సమగ్ర గిరిజన అభివృద్ధి సం స్థ (ఐటిడిఏ) ఉట్నూర్ పరిధి లో బుధవారం 2025 బ్యాచ్ కు చెందిన ఐఏఎస్ అధికారు ల ప్రత్యేక బృందం పర్యటిం చింది. ఈ సందర్భంగా ఐటిడి ఏ కార్యాలయంలోని ప్రాజెక్టు అధికారి చాంబర్లో వివిధ శా ఖల అధికారులతో సమీక్ష స మావేశం నిర్వహించి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సంబం ధించిన పలు అంశాలపై సమ గ్రంగా చర్చించారు. ఈ ప్రత్యేక బృందంలో హరిప్రసాద్, ఐఏ ఎస్, సాయి సురేష్, ఐఏఎస్, సాయి శివాని, ఐఏఎస్, శ్రీకాం త్ రెడ్డి ఐఏఎస్, సచిన్ బజా వర గొట్టు ఐఏఎస్, పరాస్ కుమార్ ఐఏఎస్ పాల్గొన్నా రు. సమావేశంలో విద్య, వై ద్యం, ఇంజనీరింగ్, గిరిజన సంక్షేమం, మార్కెటింగ్, వ్యవ సాయం, మౌలిక వసతుల అ భివృద్ధి తదితర శాఖల పని తీరును సమీక్షించారు. గిరిజ న ప్రాంతాల్లో విద్యా ప్రమా ణాల పెంపు, ఆశ్రమ పాఠశాల ల నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ఆరో గ్య సేవల విస్తరణ, తల్లి-శిశు ఆరోగ్య కార్యక్రమాల అమ లు, వైద్య సిబ్బంది అందు బాటు తదితర అంశాలపై అ ధికారులను అడిగి తెలుసు కున్నారు. రహదారులు, తా గు నీటి సౌకర్యాలు, ప్రభుత్వ భవనాల నిర్మాణం, విద్యుత్ మరియు ఇతర మౌలిక వస తుల కల్పనకు సంబంధించిన పనుల పురోగతిని సమీక్షించా రు. అభివృద్ధి కార్యక్రమాల అ మలులో ఎదురవుతున్న భూ సమస్యలు, వాటి పరిష్కారా నికి తీసుకుంటున్న చర్యలపై అధికారులతో చర్చించారు.

గిరిజన రైతుల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాల విస్త రణ, ఉపాధి కల్పన, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, లబ్ధిదారులకు అందుతున్న సేవలు, నిధుల వినియోగం తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షే మ పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యే లా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

అనంతరం ఐఏఎస్ అధికారు ల బృందం చారిత్రాత్మకమైన



ఇంద్రవెల్లి అమర వీరుల స్థూ పాన్ని సందర్శించి అమరుల కు ఘన నివాళులు అర్పించా రు. గిరిజనుల హక్కుల కోసం పోరాడి అమరులైన వీరుల త్యాగాలను స్మరించుకున్నా రు. తదుపరి కేస్లాపూర్ నాగో బా దేవాలయాన్ని సందర్శించి దర్శనం చేసుకున్నారు. నాగో బా దేవాలయ చరిత్ర, గిరిజన సంప్రదాయాలు, సంస్కృతి మరియు నాగోబా జాతర విశి ష్టతల గురించి స్థానిక ప్రజల నుండి వివరాలు తెలుసుకు న్నారు. అనంతరం కామాయి పేట్ గ్రామాన్ని సందర్శించిన అధికారులు గ్రామ సర్పంచ్, పటేల్, గ్రామస్తులతో సమా వేశమై గ్రామాభివృద్ధికి సంబం ధించిన పలు అంశాలపై విస్తృ తంగా చర్చించారు. ముఖ్యం గా విద్య, ఆరోగ్యం, పారిశు ధ్యం, తాగునీటి సౌకర్యం, సా గునీరు, పంటల పరిస్థితి, ఇం దిరమ్మ ఇండ్లు, ఇతర మౌలిక వసతులపై గ్రామస్తుల సమ స్యలు, అవసరాలు సూచనల ను తెలుసుకున్నారు. గ్రామ ప్ర జల జీవన పరిస్థితులు, సంక్షే మ పథకాల అమలు, ఉపాధి అవకాశాలు, అభివృద్ధి అవ సరాలపై అధికారులు ప్రత్య క్షంగా అవగాహన పొందారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేయా లని సూచించారు. అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా చర్య లు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఐటిడిఏకు చెందిన వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్ర తినిధులు, గ్రామస్తులు పాల్గొ న్నారు.

## లోతట్టు మండలాల్లో ప్రజా సమస్యలపై మోటార్ సైకిలల్పై

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ బృందం పర్యటన**

**జిల్లా కలెక్టర్, అటవీశాఖ అధికారులతో పరిష్కారం**

**ఖానాపూర్ జూన్ 10 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ నియోజక వర్గంలోని లోతట్టు మండలాల్లోని అటవి ప్రాంత గ్రామాల్లో గిరిజన గిరిజనేతర ఆదివాసి అడవి బిడ్డలసమస్యలపై మోటార్ సైకిల్ ల్లపై నేడు పర్యటిస్తున్నట్లు ఎమ్మె ల్యే వెడమ బొజ్జుపటేల్ తెలిపారు గురువారం ఉదయం 8 గంటల



నుండి పెంబి మండలం ఇటిక్యాల గ్రామం మీదుగా గుమ్మెన, ఎంగ్లపూర్,చాకిరేవు, ధోంధరి , గ్రామలలో పర్యటిస్తారని మధ్యాహ్నం 12 గంటల నుండి కడెం మండలం లోని అద్దాల తిమ్మాపూర్ మీదుగా అల్లంపల్లి గ్రామానికి చేసుకుంటారు అలాగే . అల్లంపల్లి గ్రామ పంచాయతీలో చుట్టూ పక్కల గ్రామస్తులతో అటవీ గ్రామాల్లో రోడ్లు తాగునీరు మురికి కాలువలు బాత్రూంలో నిర్మాణాల సమస్యలపై మాట్లాడుతూతారు. అనంతరం భోజన విరామం సమయం తీసుకొని వెంటనే తిరిగి కార్యక్రమాల్లోకి జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా జిల్లా ఉన్నత అటవీశాఖ అధికారులతో కలిసి అనంతరం కడెం మండలం లోని మిద్దెచింత గ్రామానికి వయా బిర్వైపెట్ మీదుగా గ్రామానికి చేరుకుంటారు . అలాగే మిద్దెచింత గ్రామం నుండి ఇస్లాంపూర్ గ్రామానికి చేరుకుం టారు ఇలా గిరిజన మండలంలోని ప్రతి గిరిజన గ్రామాన్ని తాండాలను గూడాలను సందర్శిస్తారు ఈ పర్యటన లో భాగంగా నిర్మల్ జిల్లా కలెక్టర్ డి ఎఫ్ వో జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు సైతం హాజరవుతారని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు అధికారులు, పోలీసులు పాత్రికేయులు గమనించాలని ఎమ్మెల్యే పిఆర్ఓ సునీల్ కోరారు

# ఎరువుల సబ్సిడీ రెట్టింపు

ప్రపంచవ్యాప్తంగా మారుతున్న భౌగోళిక రాజకీయ పరిణామాలు, వాతావరణ మార్పులు, సాంకేతిక విప్లవం (ఏఐ) అంతర్జాతీయ వ్యాపార రంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. అంతర్జాతీయం గా ముడిసరుకుల ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో దేశీయంగా ఎరువుల సబ్సిడీ బిల్లు ఏకంగా రూ.3.4 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉన్నప్పటికీ దేశ ఆర్థిక పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని ప్రభుత్వ ఉన్నతాధికార వర్గాలు స్పష్టం చేశాయి. యూఎస్-ఇజ్రాయెల్-ఇరాన్ సంక్షోభం 100 రోజులు కావస్తుండడం, హార్మూజ్ జలసంధిలో రవాణా అంతరాయాలు, ఉత్పత్తి కేంద్రాల దెబ్బతినడం వల్ల అంతర్జాతీయంగా ఎరువుల ధరలు ఆకాశాన్నంటాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్లో ఎరువుల సబ్సిడీ కోసం రూ.1.71 లక్షల కోట్లు కేటాయించగా ప్రస్తుత పరిస్థితుల వల్ల ఇది రెట్టింపై రూ.3.4 లక్షల కోట్లకు చేరేలా ఉంది. ప్రభుత్వానికి భారం పెరిగినప్పటికీ రైతులపై పైసా భారం పడకుండా చర్యలు తీసుకున్నారు. 2018 నుంచి యూరియా ధర (45 కిలోల బస్తా) రూ.266.5 వద్దే స్థిరంగా ఉంది. ప్రస్తుతం ఒక్కో బస్తాపై సబ్సిడీ రూ.4,000 దాటింది. డీఏపీ (50 కిలోల బస్తా) ధర కూడా రూ.1,350 వద్దే కొనసాగుతోంది.

**ఆయిల్ కంపెనీలకు మద్దతు**



గత 78 రోజులుగా అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు పెరిగినప్పటికీ దేశీయంగా వినియోగదారులపై భారం పడకుండా ప్రభుత్వం చమురు మార్కెటింగ్ కంపెనీలకు రూ.1.23 లక్షల కోట్ల మద్దతును అందిస్తోంది. పెట్రోల్, డీజిల్పై ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ.10 తగ్గించడం ఇందులో భాగమే.

**బడ్జెట్ పరిమితులు దాటని ద్రవ్యలోటు**

ఈ అదనపు వ్యయాలు దేశ ఆర్థిక క్రమశిక్షణను దెబ్బతీయవని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. 2026-27 బడ్జెట్ రూపకల్పనలోనే ఇలాంటి అంతర్జాతీయ అనిశ్చితులను ముందే అంచనా వేసి వ్యూహాత్మకంగా నిధులను కేటాయించారు. బడ్జెట్లో నిర్దేశించుకున్న జీడీపీలో 4.3 శాతం ద్రవ్యలోటు లక్ష్యానికే ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో అదనపు రుణాలు లేదా అనుబంధ గ్రాంట్ల అవసరం రాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశారు.

**రూ.1 లక్ష కోట్ల స్థిరీకరణ నిధి**

ఊహించని ప్రపంచ పరిస్థితులను తట్టుకోవడానికి గత ఏడాది ఏర్పాటు చేసిన రూ.1 లక్ష కోట్ల ఆర్థిక స్థిరీకరణ నిధి ప్రస్తుతం కేంద్రానికి రక్షణ కవచంగా మారింది. దీని నుంచే విమానయాన సంస్థల కోసం రూ.10,000 కోట్ల ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరల స్థిరీకరణ నిధిని కేటాయించారు. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి దేశీయ యూరియా ప్లాంట్లకు తగినంత ఎల్ఎన్జీ సరఫరాను ప్రభుత్వం నిర్ధారించింది. ఇది సబ్సిడీ భారాన్ని కొంతవరకు తగ్గించనుంది.

**ఆదాయ సమీకరణపై ప్రత్యేక దృష్టి**

అదనపు సబ్సిడీల భారాన్ని భర్తీ చేసేందుకు ప్రభుత్వం పన్నుయేతర ఆదాయాలపై దృష్టి సారించింది. ప్రభుత్వ రంగ సంస్థల్లో మైనారిటీ వాటాల విక్రయం, పెట్టుబడుల ఉపసంహరణ, ఆస్తుల నగదీకరణ ప్రక్రియను ముమ్మరం చేసింది. 'డీఐపీఏఎం(దీపమ్) , డీపీఈ విభాగాలు రాబోయే ఏడాది కాలానికి స్పష్టమైన కార్యాచరణతో ఉన్నాయి. పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న బడ్జెట్ లక్ష్యం రూ.80,000 కోట్లను మించి ఆదాయం వస్తుందని భావిస్తున్నాం' అని ప్రభుత్వ ఉన్నత అధికార వర్గాలు తెలిపాయి.

# కాంగ్రెస్‌కు రావాల్సిన రాజ్యసభ సీటును అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**మంచిర్యాల, 10, జూన్ (ప్రజాజ్యోతి):** మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి దక్కాల్సిన రాజ్యసభ స్థానాన్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తావించిన "ఓటు చోరీ" అంశాన్ని గుర్తు చేస్తూ, భారతీయ జనతా పార్టీ ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ప్రజలకు కల్పించిన ఓటు హక్కును బీజేపీ దుర్వినియోగం చేస్తోందని, ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ పలుమార్లు ఆందోళనలు, ధర్నాలు నిర్వహించిందని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం (ఈసీఐ) మరియు బీజేపీ కలిసి ఎస్ఐఆర్ (ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియ పేరుతో చేపడుతున్న చర్యలపై కూడా ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మధ్యప్రదేశ్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మీనాక్షి నటరాజన్‌కు కేటాయించిన రాజ్యసభ స్థానానికి సంబంధించిన నామినేషన్‌ను సాంకేతిక కారణాలు చూపుతూ తిరస్కరించడం అన్యాయమని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న మీనాక్షి నటరాజన్‌కు రావాల్సిన అవకాశాన్ని అడ్డుకుని, ఆ సీటు బీజేపీకి దక్కేలా చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. నిబంధనల ప్రకారం కాంగ్రెస్ పార్టీకి ఒక రాజ్యసభ స్థానం రావాల్సి ఉన్నప్పటికీ, రాజకీయ ప్రయోజనాల కోసం ఆ అవకాశాన్ని హరించేందుకు ప్రయత్నించడం ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని గడ్డం వంశీకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పాక్షికత పాటించాలని, ప్రజల ఓటు హక్కును పరిరక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

## వెదురు వస్తువుల తయారీ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే.



**జన్నారం,జూన్10(ప్రజాజ్యోతి)**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జన్నారం మండలంలోని ఇందనపెల్లి వెదురు వస్తువుల తయారీ కేంద్రాన్ని బుధవారం రోజున ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మంచిర్యాల డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ తో కలిసి సందర్శించారు. వెదురుతో తయారు చేసిన వస్తువులను చూసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ వెదురు ఉత్పత్తులు మరియు శిక్షణ కేంద్రాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని జీవనోపాధి పొందాలని సూచించారు. వెదురు ఆధారిత జీవనోపాదులు, విధవ ఆధారత వెదురు ఉత్పత్తులు మరియు స్థిరమైన ఆదాయ వనరుల ప్రాముఖ్యతపై నాయకపు గూడ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మరియు ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు అందేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. చెట్లను కాపాడితే అవి మనల్ని కాపాడుతాయని ఇందన్ పెల్లి రేంజ్ కార్యాలయ ఆవరణలో మామిడి మొక్కలను నాటి హరిత కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎఫ్డిఓ రామ్మోహన్, ఎఫ్ ఆర్ వో లక్ష్మీనారాయణ, సర్పంచ్ శంకర్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కుదిరె వెంకటే, పార్టీ మండల అధ్యక్షుడు నందు నాయక్ సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్, గుర్రం మోహన్ రెడ్డి,రియాజోద్దీన్, మోసిన్ ఖాన్, ముత్యం సతీష్, అటవీశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## "అరైవ్ అలైవ్" లక్ష్యంగా గ్రామస్థాయిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు








### హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగంపై గ్రామసభల్లో తీర్మానాలు
### రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం కీలకం

**మంచిర్యాల, 10, జూన్ (ప్రజాజ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో బుధవారం నిర్వహించిన గ్రామసభల్లో ప్రత్యేక రోడ్డు భద్రతా కార్యక్రమాలను చేపట్టారు. "అరైవ్ అలైవ్" నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో రవాణా శాఖ, జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్ఏఐ), ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ వైద్య ఆరోగ్య, విద్యాశాఖల ప్రతినిధులతో పాటు స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.గ్రామాల వారీగా రోడ్డు భద్రతా పరిస్థితులను ప్రతిబింబించే ప్రత్యేక ప్రజెంటేషన్లు నిర్వహించి, డిఫెన్సివ్ డ్రైవింగ్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. హెల్మెట్ వినియోగం ద్విచక్ర వాహనాలపై వెనుక కూర్చునే వ్యక్తులు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిన అవసరం, ముందు మరియు వెనుక సీట్లలో సీటు బెల్ట్ వినియోగం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, మద్యం సేవించి వాహనాలు నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, అతివేగం, జిగ్‌జాగ్ డ్రైవింగ్, పాదచారుల భద్రత, వాహనాల ఓవర్‌లోడింగ్, జాతీయ రహదారులపై ప్రమాదకర పార్కింగ్, ఎడమ వైపు నుంచి ఓవర్‌టేక్ చేయడం, రైట్ ఆఫ్ వే వంటి అంశాలపై అధికారులు వివరించారు. మంచిర్యాల జిల్లాల్లో జరిగిన వాస్తవ రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించి ప్రమాదాల తీవ్రతను ప్రజలకు తెలియజేశారు. అలాగే రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారు, మృతుల కుటుంబ సభ్యులను గ్రామసభలకు ఆహ్వానించి వారి అనుభవాలను ప్రజలతో పంచుకునే అవకాశం కల్పించారు. ఈ అనుభవాలు గ్రామస్థులను భావోద్వేగానికి గురిచేయడంతో పాటు రోడ్డు భద్రతా నియమాల ప్రాముఖ్యతను మరింతగా గుర్తుచేశాయి. గ్రామసభల్లో భాగంగా ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనదారుల కోసం ప్రత్యేక తీర్మానాలను ప్రజలు స్వచ్ఛందంగా ఆమోదించారు. వాటిలో "హెల్మెట్ లేకపోతే గ్రామంలో ప్రవేశం లేదు", "హెల్మెట్ లేకపోతే వాహనం నడపరాదు", "సీటు బెల్ట్ లేకపోతే వాహనం నడపరాదు" వంటి నిర్ణయాలు ప్రధానంగా ఉన్నాయి. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు. గ్రామస్థాయిలో చేపడుతున్న ఈ అవగాహన కార్యక్రమాలు రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## గుండి గ్రామసభలో అధికారుల తీరుపై సర్పంచ్ అసహనం



**ఆసిఫాబాద్, జూన్ 10 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండలంలోని గుండి గ్రామపంచాయతీలో బుధవారం ప్రజా పాలన-- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ముగింపు గ్రామసభను సర్పంచ్ జబరి రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యుత్ శాఖ అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో నెలకొంటున్న సమస్యలపై పలుమార్లు ఫోన్ చేసినప్పటికీ లైన్‌మన్ స్పందించకపోవడం, ఫోన్లు స్విచ్ ఆఫ్‌లో ఉంచడం బాధాకరమన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే సంబంధిత శాఖ ఉన్నతాధికారుల కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ సిబ్బంది, ఏఎన్ఎంలు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. అలాగే వ్యవసాయ శాఖ ఏఈఓ రైతులకు సకాలంలో యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీఓ, విద్యుత్ ఏఈ, ఏపీఓ (ఈజీఎస్), ఉపసర్పంచ్ సంతోష్, వార్డు సభ్యులు ప్రవీణ్, బుజ్జుబాయి, కళావతి, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సుస్థిర మైనింగ్లో సింగరేణి మరో మైలురాయి

**పర్యావరణ ప్రమాణాల అమలుకు సింగరేణికి కేంద్రం ప్రశంస వడ్డీతో సహా రూ.40 కోట్ల డిపాజిట్ తిరిగి చెల్లించిన కేంద్ర సంస్థ**

**డోర్లీ-2 గని మూసివేతలో ఆదర్శంగా నిలిచిన సింగరేణి త్వరలో డోర్లీ-1 గనికి సంబంధించి మరో రూ.60 కోట్లకు పైగా వచ్చే అవకాశం**





**మంచిర్యాల, 10, జూన్ (ప్రజాజ్యోతి):** బొగ్గు గనుల నిర్వహణలో మాత్రమే కాకుండా, గనుల మూసివేత అనంతరం పర్యావరణ పరిరక్షణలోనూ అత్యున్నత ప్రమాణాలను పాటిస్తున్న సంస్థగా సింగరేణి మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది. బెల్లంపల్లి ఏరియాలోని డోర్లీ-2 ఓపెన్‌కాస్ట్ గనిని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా విజయవంతంగా మూసివేసినందుకు గుర్తింపుగా, గని ప్రారంభ సమయంలో డిపాజిట్ చేసిన సుమారు రూ.40 కోట్ల సొమ్మును వడ్డీతో సహా కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ (సీసీఓ) సింగరేణికి తిరిగి చెల్లించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు దిశానిర్దేశంలో సింగరేణి సంస్థలో తీసుకుంటున్న పర్యావరణహిత చర్యలకు లభించిన గుర్తింపుగా దీనిని భావిస్తున్నారు. గనుల ప్రారంభం నుంచి మూసివేత వరకు అమలు చేయాల్సిన మైన్ క్లోజర్ ప్లాన్, పర్యావరణ పరిరక్షణ చర్యలు, భూసంరక్షణ, పునరుద్ధరణ కార్యక్రమాలు తదితర అంశాలను సింగరేణి సంస్థ నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా కచ్చితంగా అమలు చేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ గని ప్రారంభ సమయంలో డిపాజిట్ చేసిన నిధులను ఇటీవల వడ్డీతో సహా తిరిగి విడుదల చేసింది. డోర్లీ-2 గని మూసివేత ప్రక్రియలో సింగరేణి చూపిన బాధ్యతాయుత వైఖరి, పర్యావరణ హిత చర్యలు, పారదర్శకత మరియు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేసిన తీరుకు ఇది నిదర్శనంగా నిలుస్తోంది. గనుల అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యత ఇస్తూ సుస్థిర మైనింగ్ విధానాలను అమలు చేస్తున్న సింగరేణి సంస్థకు ఇది మరో విశిష్ట గుర్తింపుగా భావిస్తున్నారు.

**ఏమిటి ఈ ఎస్క్రో డిపాజిట్? ఎప్పుడు తిరిగి చెల్లిస్తారు?**

కొత్తగా ఏదైనా గనిని ప్రారంభిస్తున్నప్పుడు ఆ గని జీవితకాలంలో అమలు జరపాల్సిన పర్యావరణహిత చర్యలు, గని మూసివేత నాటికి చేపట్టవలసిన ఇతర చర్యలపై కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అనుబంధ సంస్థ అయిన కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ కొన్ని నియమ నిబంధనలను సూచిస్తుంది. ఈ నిబంధనలను సంబంధిత కంపెనీ ఖచ్చితంగా అమలు చేయాల్సి ఉంటుంది. వీటి అమలుకు ఎంత ఖర్చు అవుతుందో అంచనా వేసి అంత మొత్తాన్ని ముందస్తు జాగ్రత్తగా ఎస్క్రో డిపాజిట్ రూపంలో జమ చేయిస్తారు. కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్, గని యాజమాన్యం, బ్యాంకర్లు కలిసి ఈ మేరకు ఒప్పందం కుదుర్చుకుని సొమ్మును బ్యాంకులో డిపాజిట్ చేస్తారు. గని జీవితకాలం పూర్తి అయిన తర్వాత నియమ నిబంధనల ప్రకారం గని యాజమాన్యం హామీ ఇచ్చిన విధంగా పర్యావరణహిత చర్యలు పూర్తి చేసినట్లయితే ఆ డిపాజిట్‌ను వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తారు. ఇదే విధంగా సింగరేణి సంస్థ బెల్లంపల్లి ఏరియాలోని డోర్లీ ఓపెన్‌కాస్ట్-2 గనికి 2013-14లో అనుమతులు పొందింది. నిబంధనల ప్రకారం గని ప్రారంభం నుంచి చివరి వరకు చేపట్టనున్న పర్యావరణహిత చర్యలకు సంబంధించి అంచనా వ్యయం రూ.26.79 కోట్లను కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ పేరుతో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో డిపాజిట్ చేసింది. ఈ గని ఏడు సంవత్సరాల పాటు బొగ్గు ఉత్పత్తి చేసిన అనంతరం 2023-24లో మూసివేయబడింది. అప్పటికే సింగరేణి సంస్థ దశలవారీగా ఒప్పందంలోని అంశాలను అమలు చేస్తూ వచ్చింది. ఈ పనులు హామీ ఇచ్చిన ప్రకారం పూర్తయ్యాయా లేదా అనే అంశాన్ని థర్డ్ పార్టీ ఏజెన్సీ అయిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, శిబ్‌పూర్ (పశ్చిమ బెంగాల్) ద్వారా 2024 జూలైలో పరిశీలించారు. ఆడిట్‌లో అన్ని పనులు సక్రమంగా జరిగాయని, సింగరేణి సంస్థ నిబంధనలను పూర్తిస్థాయిలో అమలు చేసిందని పేర్కొన్నారు. ఫలితంగా ఏడేళ్ల క్రితం డిపాజిట్ చేసిన సొమ్మును వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తున్నట్లు డిప్యూటీ అసిస్టెంట్ కోల్ కంట్రోలర్ ఆకాష్ శివ హరే తమ లేఖలో వెల్లడించారు. మొత్తం చెల్లించాల్సిన సొమ్ములో 90 శాతం అయిన రూ.36.63 కోట్లను విడుదల చేస్తున్నామని, మిగిలిన 10 శాతం జస్ట్ ట్రాన్సిషన్ ప్రొవిజన్స్ అంశాలు పరిశీలించిన తర్వాత చెల్లిస్తామని పేర్కొన్నారు. దీంతో దాదాపు రూ.40 కోట్ల సొమ్ము సింగరేణి ఖాతాలో జమ కానుంది.

**సింగరేణి పాటించిన పర్యావరణ ప్రమాణాలు**

డోర్లీ ఓపెన్‌కాస్ట్-2 గని తవ్విన ప్రాంతంలో గతంలో ఉన్న దట్టమైన అడవికి సమానంగా తిరిగి 162.517 హెక్టార్ల విస్తీర్ణంలో దట్టమైన అడవులను పెంచి అందించింది. గని తవ్వకానికి ముందు ఉన్న సారవంతమైన భూమి పైపొర మట్టి (టాప్ సాయిల్) సుమారు 19.76 లక్షల క్యూబిక్ మీటర్లను తొలగించి భద్రపరిచి, తిరిగి ఓవర్‌బర్డెన్ దంపులపై పరిచి వాటిపై మొక్కలను పెంచింది. ఫలితంగా డోర్లీ ఓవర్‌బర్డెన్ దంపులపై దట్టమైన అడవులు ఏర్పడ్డాయి. ఓపెన్‌కాస్ట్ నిర్వహణ సమయంలో వాతావరణ కాలుష్యం జరగకుండా డ్రిల్ మిషన్ల వద్ద డస్ట్ కలెక్టర్లు ఏర్పాటు చేయడంతో పాటు వెట్ డ్రిల్లింగ్ నిర్వహించింది. 28 కిలోలీటర్ల సామర్థ్యం గల వాటర్ స్ప్రింక్లర్ ఒకటి, 10 కిలోలీటర్ల సామర్థ్యం గల రెండు వాటర్ స్ప్రింక్లర్లను వినియోగిస్తూ ధూళి లేవకుండా చర్యలు చేపట్టింది. కోల్ బంకర్లు, సీహెచ్‌పీల వద్ద మిస్ట్ స్ప్రేయర్లను ఏర్పాటు చేసింది. హాల్ రోడ్లకు ఇరువైపులా పెద్ద ఎత్తున మొక్కలు నాటి గ్రీన్ బెల్టులను అభివృద్ధి చేసింది. వాతావరణ కాలుష్య నియంత్రణ చర్యలను ప్రభుత్వ గుర్తింపు పొందిన ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్షన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, హైదరాబాద్ ద్వారా ఆడిట్ చేయించింది. జల కాలుష్యం నివారణ కోసం ఓపెన్‌కాస్ట్ చుట్టూ 10 కిలోమీటర్ల పొడవైన గార్లాండ్ డ్రైనేజీలు ఏర్పాటు చేసింది. రెండు చెక్‌డ్యామ్‌లు, ఐదు సెటిలింగ్ ట్యాంకులు నిర్మించి బురద నీరు ప్రకృతిలో కలవకుండా చర్యలు తీసుకుంది. గని నుంచి విడుదలయ్యే నీటిని శుద్ధి చేసి సమీప కాలువల్లోకి విడుదల చేసింది. మూసివేసిన గని వద్ద భద్రతా చర్యలుగా కంచె ఏర్పాటు చేయడంతో పాటు సెక్యూరిటీ గార్డులు, సూపర్‌వైజర్లను నియమించింది. గని నిర్వహణ సమయంలో నిర్మించిన భవనాలు, ఇతర నిర్మాణాలను కూడా సురక్షితంగా తొలగించింది. ఈ చర్యలన్నింటినీ పరిశీలించిన అనంతరం కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ సింగరేణి డిపాజిట్ చేసిన సొమ్మును తిరిగి చెల్లిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ చిత్తశుద్ధితో చేపడుతున్న గని మూసివేత చర్యలకు నిదర్శనంగానే కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ డిపాజిట్ సొమ్మును తిరిగి చెల్లించిందన్నారు. గతంలో శ్రీరాంపూర్ ప్రాంతంలోని ఆర్కే-8 ఇంక్లైన్ భూగర్భ గనికి సంబంధించిన రూ.4 కోట్ల డిపాజిట్ కూడా ఇదే విధంగా తిరిగి అందిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మూసివేత దశలో ఉన్న ఇతర గనుల్లోనూ పటిష్ట పర్యావరణహిత చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. డోర్లీ-1 గనికి సంబంధించి తనిఖీలు చివరి దశలో ఉన్నాయని, అన్ని ప్రక్రియలు పూర్తయిన తర్వాత ఆ గనికి సంబంధించిన మరో రూ.60 కోట్లకు పైగా డిపాజిట్ సొమ్ము కూడా సింగరేణి సంస్థకు తిరిగి వచ్చే అవకాశం ఉందని వివరించారు.

## గొల్లగూడలో సీసీ డ్రైయిన్‌కు శంకుస్థాపన

గ్రామాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

: దీపక్ ముండే

**ఆసిఫాబాద్ జూన్ 10 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఖమాన గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లగూడలో సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులకు బుధవారం సర్పంచ్ సునీత శంకుస్థాపన చేశారు.గ్రామ పంచాయతీ నిధులతో 150 మీటర్ల పొడవున ఉడుతల కిష్టయ్య ఇంటి నుంచి పెందోర్ జలపత్ ఇంటివరకు సీసీ డ్రెయిన్‌ను నిర్మించనున్నట్లు సర్పంచ్ తెలిపారు. డ్రెయిన్ నిర్మాణంతో గ్రామంలో మురుగు నీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వాంకిడి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దీపక్ ముండే వాంకిడి ఉప సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తున్నామని, పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లాహు కుమార్ వార్డు సభ్యులు సంగీత, ప్రవీణ్, రాము, భీము, విశ్వేశ్వర్, నిర్మలాబాయి, పెందోర్ లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి విలాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# సింగరేణి రిటైర్డ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ,గనుల శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం



**మంచిర్యాల, 10, జూన్ (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థలో రిటైర్మెంట్ పొందిన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సింగరేణి వాలంటరీ రిటైర్మెంట్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (రిజిస్ట్రేషన్ నం. 4148/97) నాయకులు రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, గనుల శాఖ మంత్రి . వివేక్ వెంకటస్వామికి బుధవారం వినతిపత్రం ఇచ్చారు. సంఘం ప్రతినిధులు మంత్రిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రంలో సింగరేణి రిటైర్డ్ కార్మికులకు కనీసం రూ.10,000 పెన్షన్ అందించాలని, ప్రతి మూడు నెలలకు పెరిగే డీఏను పెన్షనర్లకు కూడా వర్తింపజేయాలని కోరారు. బెల్లంపల్లి ఏరియాలో సుమారు మూడు వేల మంది రిటైర్డ్ కార్మికులకు సింగరేణి క్వార్టర్స్‌ను పట్టాలతో సహా కేటాయించాలని, ఇతర ప్రాంతాల్లో నివసించే వారికి 250 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను రిటైర్డ్ కార్మికులందరికీ అమలు చేయాలని, ఆరోగ్య అవసరాల కోసం రూ.25 లక్షల వరకు వైద్య ఖర్చులను సింగరేణి సంస్థ భరించాలని కోరారు. రిటైర్డ్ కార్మికులు నివసించే కాలనీల్లో రోడ్లు, విద్యుత్, తాగునీటి వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, బస్సు, రైలు ప్రయాణాల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని సూచించారు. వివిధ వ్యాధులతో బాధపడుతున్న పెన్షనర్లకు రెండు నెలలకు సరిపడా మందులు అందించడంతో పాటు, హెల్త్ కార్డు ద్వారా ఆసుపత్రుల్లో చికిత్స పొందే వారికి వ్యాధి పూర్తిగా నయమయ్యే వరకు అయ్యే ఖర్చులు, రాకపోకల వ్యయాన్ని కూడా సింగరేణి భరించాలని కోరారు. మెడికల్ అన్‌ఫిట్‌గా గుర్తించబడిన కార్మికుల పిల్లల పేర్లు, జనన తేదీల్లో ఉన్న పొరపాట్లను సరిదిద్దుకునే అవకాశం కల్పించి కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే వాలంటరీ మెడికల్ అన్‌ఫిట్ అయిన కార్మికులు ఉద్యోగం వద్దనుకుంటే వారికి రూ.25 లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ తమ సమస్యలను మంత్రి ద్వారా పరిష్కరించాలని సంఘం నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బూడిది గోపాలకృష్ణ, ఉపాధ్యక్షుడు గుర్రం గంగయ్య, ప్రధాన కార్యదర్శి బాసబోయిన రవీందర్ కుమార్, పోటు బాబు, మహిళా కార్యదర్శి కుందారపు శంకరమ్మ, ఉప ప్రధాన కార్యదర్శి దుర్గం శంకర్, కంకటి శంకర్, ట్రెజరర్ కె. యాదగిరి, ప్రచార కార్యదర్శులు చిలుకూరి బానయ్య, పత్యం కనకయ్య, కామాద్రి మల్లేష్, లక్సెట్టి పోచమల్లు, పిడుగు నారాయణ, కార్యవర్గ సభ్యులు ముద్దం సత్తయ్య, గంగిశెట్టి శ్రీనివాస్, రామిల్ల లక్ష్మయ్య, చేపూరి మోహన్ గౌడ్, పత్యం రంగయ్య, ఎం. లక్ష్మీనారాయణ, అజ్మీర మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# గౌత్రే శ్యామలకు సీఎంఆర్ఎఫ్‌తో చెక్కు అందజేసిన ఉపసర్పంచ్ చిట్ల నారాయణ



**ఆసిఫాబాద్, జూన్ 10 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ మండలం నందుపా గ్రామానికి చెందిన గౌత్రే శ్యామలకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) ద్వారా రూ.36 వేల ఆర్థిక సాయం మంజూరైంది. ఈ మేరకు గ్రామ ఉపసర్పంచ్ చిట్ల నారాయణ బుధవారం లబ్ధిదారురాలికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అవసర సమయంలో పేద, బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. అందిన ఆర్థిక సాయం కుటుంబానికి కొంత మేర ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. చెక్కు అందుకున్న గౌత్రే శ్యామల కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందిన సాయానికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# చోర్‌పెల్లి గూడలో 99 రోజుల కార్యాచరణ ముగింపు గ్రామసభ

**ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది: చిట్ల నారాయణ**



**ఆసిఫాబాద్, జూన్ 10 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ మండలం చోర్‌పెల్లి గ్రామపంచాయతీ పరిధి లోని చోర్‌పెల్లి గూడలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక ముగింపు గ్రామసభ బుధవారం నిర్వహించారు. సర్పంచ్ పెంటయ్య, ఉపసర్పంచ్ చిట్ల నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ప్రణాళిక కింద చేపట్టిన అభివృద్ధి పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెంటయ్య మాట్లాడుతూ, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు, డ్రైనేజీ శుభ్రత, తాగునీటి సరఫరా మెరుగుదల, రోడ్ల మరమ్మతులు, వీధి దీపాల నిర్వహణ వంటి పనులు చేపట్టినట్లు తెలిపారు. పూర్తయిన పనులు, ఇంకా పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను గ్రామస్తులకు వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అమలు చేసిన ఈ ప్రణాళికతో గ్రామంలో పరిశుభ్రత, మౌలిక వసతులు మెరుగుపడ్డాయని పేర్కొన్నారు. ఉపసర్పంచ్ చిట్ల నారాయణ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల ద్వారా ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరుతోందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు ప్రారంభం

-- తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యకు సువర్ణావకాశం

డోస్ట్ ఫేజ్-3 వెబ్ ఆప్షన్ల నమోదు జూన్ 15తో ముగింపు

-- విద్యార్థులు త్వరగా దరఖాస్తు చేసుకోవాలి




**మంచిర్యాల, 10, జూన్ (ప్రజాజ్యోతి):** 2026-27 విద్యా సంవత్సరానికి మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతున్నట్లు కళాశాల అధికారులు తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అత్యంత తక్కువ ఖర్చుతో అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. దోస్త్ (డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ) ద్వారా ప్రవేశాలు కొనసాగుతున్నాయని, దోస్త్ కోడ్ 2052 ద్వారా విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎంపిక చేసుకుని వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. దోస్త్ ఫేజ్-3 అడ్మిషన్లకు సంబంధించిన వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ జూన్ 15తో ముగియనున్నందున, విద్యార్థులు చివరి తేదీ వరకు వేచి చూడకుండా వెంటనే దరఖాస్తు చేసుకుని తమ వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని కళాశాల అధికారులు సూచించారు. ముందుగానే వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవడం ద్వారా సీటు పొందే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు .ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సాధారణ డిగ్రీ కోర్సులకు సంవత్సరానికి కేవలం రూ.3,350 మాత్రమే ఫీజు ఉండగా, అదే కోర్సులకు ప్రైవేట్ కళాశాలల్లో సుమారు రూ.14,350 వరకు చెల్లించాల్సి వస్తోంది. అలాగే కంప్యూటర్ సబ్జెక్టులతో కూడిన కోర్సులకు ప్రభుత్వ కళాశాలలో రూ.6,350 మాత్రమే ఫీజు ఉండగా, ప్రైవేట్ కళాశాలల్లో రూ.17,350 వరకు ఖర్చవుతోంది. దీంతో విద్యార్థులు వేలాది రూపాయల ఫీజు భారాన్ని తగ్గించుకోవడంతో పాటు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా సంవత్సరానికి రూ.11 వేల వరకు ఆర్థిక ప్రయోజనం పొందే అవకాశం ఉందని అధికారులు వివరించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరే విద్యార్థులకు ప్రభుత్వం అందించే స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇతర విద్యార్థి సంక్షేమ పథకాల ప్రయోజనాలు కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఈ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలు కళాశాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, ఆధునిక కంప్యూటర్ ల్యాబ్‌లు, సమృద్ధిగా పుస్తకాలతో కూడిన గ్రంథాలయం, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, క్రీడా సౌకర్యాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధి అవకాశాలకు దోహదపడే ప్రత్యేక శిక్షణ, ప్లేస్‌మెంట్ మరియు కెరీర్ గైడెన్స్ వంటి సదుపాయాలు విద్యార్థులకు అందిస్తున్నట్లు వివరించారు. తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్య, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, విద్యార్థి సంక్షేమ పథకాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధి అవకాశాలకు దోహదపడే శిక్షణ వంటి ప్రత్యేకతలతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉత్తమ ఎంపికగా నిలుస్తోందని కళాశాల అధికారులు పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంచిర్యాలలో ప్రవేశాలు పొందాలని విజ్ఞప్తి చేశారు. "చదువే బంగారం -- చదువే భవిష్యత్తు" అనే సందేశంతో విద్యార్థులు ఉన్నత విద్య వైపు అడుగులు వేయాలని సూచించారు. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం 94400 36165 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. "మీ ప్రచారం -- మా కళాశాల అభివృద్ధికి బాట" అంటూ విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల అధికారులు కోరారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించడమే గ్రామసభ లక్ష్యం తాండూర్ సర్పంచ్ ముడిమడుగుల సురేష్. . .



**తాండూర్ జూన్ 10 ప్రజాజ్యోతి** ప్రజల సమస్యలు పరిష్కరించడమే గ్రామ సభ లక్ష్యమని తాండూర్ సర్పంచ్ ముడిమడుగుల సురేష్ అన్నారు బుధవారం రోజున తాండూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన ప్రత్యేక అధికారి వీణా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 90 రోజులో భాగంగా కార్యాచరణ సమాచార వ్యాప్తి ప్రణాళికలు పైన ప్రత్యేక గ్రామ సభ నిర్వహించడం జరిగింది ఇట్టి గ్రామసభ కు ఉపసర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ పంచాయతీ కార్యదర్శి గ్రామ స్థాయి అధికారులు ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్ , ఆశ వర్కర్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

## వర్షాకాలం వరదలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి జూన్ 10 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ పట్టణంలో వర్షాకాలం భారీ వర్షాలు కురిసినప్పుడు రోడ్లపై నీరు నిలువ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పట్టణంలో గతంలో వర్షాలు కురిసి నీటిమయమైన శివాజీ చౌక్ మంచిర్యాల చౌరస్తా, విశ్వనాథ్ పేట్, సిద్దాపూర్ వాగు ప్రాంతాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ వర్షాకాలంలో పట్టణంలో ఎక్కడ కూడా రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండరాదని పేర్కొన్నారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అధికారులు వర్షాకాలం పూర్తయ్యేంతవరకు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పట్టణ ప్రజలకు వరద నీటి వల్ల ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. డ్రైనేజీలు, నాళాలు పరిశీలించారు. ఎప్పటికప్పుడు పూడికలు తీసివేస్తూ నీటి ప్రవాహానికి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పగడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు**



**తాండూర్ జూన్ 10 ప్రజాజ్యోతి** జూన్ 25వ తేదీ నుంచి చేపట్టనున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు అన్నారు. బుధవారం తాండూర్ మండల తహసిల్దార్ కార్యాలయను సందర్శించి సిబ్బందితో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం, సాదా బైనామా దరఖాస్తులు, భూభారతి పెండింగ్ దరఖాస్తుల పరిష్కరణ సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 3వ విడత సర్ లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జూన్ 25 వ తేదీ నుంచి నిర్వహించనున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాటులకు తావు లేకుండా సక్రమంగా నిర్వహించాలని, బూతు స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని, సూపర్వైజర్లు, ఏఈఆర్వోలు పనుల పురోగతిని పరిశీలించాలని తెలిపారు. ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి పోర్టల్ ను అందుబాటులోని తీసుకువచ్చి ప్రజల యొక్క ప్రతి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని, ఈ క్రమంలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కరణ వేగవంతం చేయాలని తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేసి క్షుణ్ణంగా పరిశీలించి ఆమోదించాలని తెలిపారు. కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, కార్యాలయానికి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని, సర్టిఫికెట్లను నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోల్ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు అవసరం

**ఏఐఏసీఈ ప్రధాన కార్యదర్శి పి.కె. సింగ్ రాథోర్**

**సీఎంపీఎస్--1998 పునర్నిర్మాణాన్ని ఆలస్యం చేయొద్దని కేంద్రానికి విజ్ఞప్తి**

**సీఎంపీఎఫ్ బిల్--2025లో ఏఐఏసీఈ, ఏఐసీపీఏ సూచనలు చేర్చాలని డిమాండ్**

**పెన్షనర్ల ఫిర్యాదుల పరిష్కారానికి స్వతంత్ర సమీక్షా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచన**




**మంచిర్యాల, 10 జూన్ (ప్రజా జ్యోతి):** కోల్ గని పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆల్ ఇండియా అసోసియేషన్ ఆఫ్ కోల్ ఎగ్జిక్యూటివ్స్ (ఏఐఏసీఈ) ప్రధాన కార్యదర్శి పి.కె. సింగ్ రాథోర్ డిమాండ్ చేశారు. కోల్ మైన్స్ పెన్షన్ స్కీం--1998 (సీఎంపీఎస్--1998) పునర్నిర్మాణంలో కొనసాగుతున్న జాప్యంతో పాటు, డ్రాఫ్ట్ సీఎంపీఎఫ్ బిల్--2025లో పెన్షనర్లకు సంబంధించిన కీలక సూచనలను పరిగణన లోకి తీసుకోకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ పెన్షన్ అండ్ పెన్షనర్స్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ (డీఓపీపీడబ్ల్యూ) కార్యదర్శికి అధికారిక వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. పార్లమెంటరీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ--2016) స్పష్టమైన ఆదేశాల ప్రకారం సీఎంపీఎస్--1998 పథకాన్ని పునర్నిర్మించాల్సి ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి కనిపించకపోవడం లక్షలాది కోల్ పెన్షనర్ల లో తీవ్ర ఆందోళనకు కారణమవుతోందని రాథోర్ పేర్కొన్నారు. గత పదేళ్లుగా ఏఐఏసీఈతో పాటు ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఏఐసీపీఏ) బొగ్గు మంత్రిత్వ శాఖ, కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫ్ఓ), పార్లమెంట్ సభ్యులకు అనేక వినతిపత్రాలు సమర్పిస్తూ, జంతర్ మంతర్, ధన్‌బాద్ తదితర ప్రాంతాల్లో ధర్నాలు, నిరసనలు, సమావేశాలు నిర్వహిస్తూ వేజ్ లింక్డ్ పెన్షన్ రివిజన్, పెన్షన్ సమానత్వం వంటి డిమాండ్ల కోసం నిరంతర పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. పెరుగుతున్న కార్పస్ ఫండ్‌తో పాటు బొగ్గు ఉత్పత్తిపై టన్నుకు రూ.20 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెస్ ద్వారా లభిస్తున్న ఆదాయం కారణంగా అధిక పెన్షన్ భారం భరించడం ఆర్థికంగా సాధ్యమేనని యాక్చురి యల్ అధ్యయనాలు సూచిస్తున్నప్పటికీ, ఆ ప్రతిపాదనలను అధికారు లు పక్కన పెట్టారని ఆయన ఆరోపించారు. ఇదే సమయంలో అక్టోబర్ 2025లో విడుదలైన "కోల్ మైన్స్ ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ అండ్ మిసెలేనియస్ ప్రొవిజన్స్ బిల్--2025"పై ఏఐఏసీఈ, ఏఐసీపీఏ సమర్పించిన కీలక సూచనలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకపోవడం నిరాశ కలిగించిందన్నారు. ద్రవ్యోల్బణానికి అనుసంధానిత డియర్‌నెస్ రిలీఫ్ (డీఆర్)ను చట్టబద్ధం చేయడం, సేమ్ గ్రేడ్--సేమ్ పెన్షన్ (ఎస్‌జీఎస్‌పీ) అమలు చేయడం, ఆటోమేటిక్ పెన్షన్ రివిజన్ వ్యవస్థను ఏర్పాటు చేయడం వంటి అంశాలను బిల్లులో తప్పనిసరిగా చేర్చాలని రాథోర్ డిమాండ్ చేశారు. అలాగే సీపీజీఆర్ఏఎంఎస్ ద్వారా పెన్షనర్లు చేస్తున్న ఫిర్యాదులు తిరిగి అదే సీఎంపీఎఫ్ఓ అధికారుల వద్దకు వెళ్లి "యాక్చురియల్ డెఫిసిట్" అనే కారణంతో సాధారణ సమాధానాల తో మూసివేయబడుతున్నాయని విమర్శించారు. డీహెచ్ఎఫ్ఎల్, డీఎల్ఎఫ్ వంటి చెడు పెట్టుబడుల కారణంగా ఏర్పడిన ఆర్థిక లోటుపై స్వతంత్ర ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని ఏఐఏసీఈ డిమాండ్ చేసింది. పెన్షనర్ల సమస్యలకు పారదర్శక పరిష్కారం లభించాలంటే ఫిర్యాదుల పరిష్కారానికి స్వతంత్ర సమీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు .ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మూడు కీలక అంశాలపై తక్షణ జోక్యం చేసుకోవాలని ఏఐఏసీఈ ప్రధాన కార్యదర్శి పి.కె. సింగ్ రాథోర్ విజ్ఞప్తి చేశారు. పీఏసీ--2016 ఆదేశాల మేరకు సీఎంపీఎస్--1998 పునర్నిర్మాణాన్ని కాలపరిమితిలో పూర్తి చేయడం, సీఎంపీఎఫ్ బిల్--2025లో ఏఐఏసీఈ, ఏఐసీపీఏ సూచనలను చేర్చడం, అలాగే సీపీజీఆర్ఏఎంఎస్ ఫిర్యాదుల పరిష్కారానికి స్వతంత్ర సమీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా కోల్ గని పెన్షనర్లకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# బదిలీ అయిన సీనియర్ పీఓ సిర్ర సురేందర్‌కు ఘన వీడ్కోలు

**మంచిర్యాల, 10, జూన్ (ప్రజాజ్యోతి):** ఇటీవల జరిగిన బదిలీల్లో మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా పర్సనల్ విభాగం ఏటీబీ సెల్ ఇన్‌చార్జ్‌గా విధులు నిర్వహిస్తున్న సీనియర్ పర్సనల్ ఆఫీసర్ (పీఓ) సిర్ర సురేందర్ మందమర్రి పర్సనల్ విభాగానికి బదిలీ కావడంతో శ్రీరాంపూర్ ఏరియా పర్సనల్ విభాగం అధికారులు, ఉద్యోగులు బుధవారం ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికి సత్కరించారు .శ్రీరాంపూర్ నుంచి రిలీవ్ అవుతున్న సందర్భంగా డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సిర్ర సురేందర్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పర్సనల్ విభాగం అధికారులు, ఉద్యోగులు ఆయనతో కలిసి పనిచేసిన అనుభవాలను గుర్తుచేసుకుంటూ, విధుల పట్ల ఆయన చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, సహృదయతను కొనియాడారు. యూనియన్ ప్రతినిధులు కూడా సురేందర్ సేవలను ప్రశంసిస్తూ సంస్థ అభివృద్ధికి ఆయన అందించిన సహకారాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సిర్ర సురేందర్, శ్రీరాంపూర్ ఏరియాతో పాటు ముఖ్యంగా పర్సనల్ విభాగంలో పనిచేసిన కాలం తనకు ఎంతో విలువైన అనుభవాన్ని అందించిందన్నారు. ఉద్యోగ జీవితంలో అనేక విషయాలు నేర్చుకునే అవకాశం ఇక్కడ లభించిందని, మందమర్రిలో కూడా అదే నిబద్ధతతో విధులు



నిర్వహిస్తూ సంస్థ ఉన్నతికి కృషి చేస్తానని తెలిపారు. ఏరియా డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్ మాట్లాడుతూ, ఆర్కే-6 సంక్షేమ అధికారిగా, జీఎం కార్యాలయంలో సీనియర్ పీఓగా, ఏటీబీ సెల్ ఇన్‌చార్జ్‌గా సురేందర్ అత్యంత బాధ్యతాయుతంగా విధులు నిర్వహించారని అన్నారు. మందమర్రి పర్సనల్ విభాగంలో కూడా మంచి గుర్తింపు తెచ్చుకొని, భవిష్యత్తులో సింగరేణిలో మరిన్ని కీలక పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, డీవై పీఎంలు రాజేష్, కిరణ్ కుమార్, క్రాంతి కుమార్, సీనియర్ పీఓలు ప్రశాంత్, సురేందర్, సంక్షేమ అధికారి రమేష్ నాయక్, పర్సనల్ విభాగం క్లరికల్ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ బాధితులను నేరస్తులుగా కాదు... బాధితులుగానే చూస్తాం

**డి-అడిక్షన్ సెంటర్ల ద్వారా యువతకు కొత్త జీవితం**

**మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్**

**మంచిర్యాల, 10, జూన్ (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో డ్రగ్స్ అనే సామాజిక మహమ్మారిని నిర్మూలించేందుకు ప్రభుత్వం ఉద్యమ స్థాయిలో చర్యలు చేపడుతోందని, మాదకద్రవ్యాలకు బానిసైన వారిని నేరస్తులుగా కాకుండా బాధితులుగా గుర్తించి వారికి వైద్య చికిత్స, కౌన్సెలింగ్ ద్వారా కొత్త జీవితాన్ని అందించేందుకు కట్టుబడి ఉందని మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ తెలిపారు. ఈగల్ డైరెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో మంచిర్యాల పోలీసుల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన కార్యక్రమంతో పాటు సామూహిక మొక్కల నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన వెంటనే రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వ్యసనం కారణంగా అనేక కుటుంబాలు నాశనమవుతున్నాయని గుర్తించిన ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనను ప్రధాన లక్ష్యంగా తీసుకుందని తెలిపారు. నగరాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతోందని, దీని ప్రభావం యువత భవిష్యత్తు, కుటుంబాల జీవన విధానంపై తీవ్రంగా పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తెలంగాణ పోలీస్ శాఖలో ప్రత్యేకంగా "ఈగల్" విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డ్రగ్స్ నియంత్రణపై స్థానిక పోలీసు యంత్రాంగానికి కూడా స్పష్టమైన



ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు .డ్రగ్స్ వ్యసనానికి గురైన వారిని తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రతి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో డి-అడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేసి ప్రత్యేక వైద్యులు, నర్సింగ్ సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి గ్రామసభల ద్వారా డ్రగ్స్ నిర్మూలనతో పాటు ట్రాఫిక్ నిబంధనలపై కూడా ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నామన్నారు. మంచిర్యాల జిల్లాలో డ్రగ్స్ మహమ్మారిని పూర్తిగా నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్న డీసీపీ, జిల్లా డి-అడిక్షన్ సెంటర్ ద్వారా ఇప్పటికే సుమారు 30 మంది చికిత్స పొంది మాదకద్రవ్యాల వ్యసనం నుంచి బయటపడి సాధారణ జీవితంలోకి తిరిగి వచ్చారని వెల్లడించారు. చికిత్స పూర్తి చేసిన వారికి ధ్రువపత్రాలు అందజేసి సమాజంలో మంచి పౌరులుగా నిలిచేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, పట్టణ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌రావు, రాష్ట్ర ఈగల్ బృందం సభ్యులు, పోలీసు సిబ్బంది, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు నియమాలు పాటించాల్సిందే

**: ఎస్పీ నితికా పంత్**

**మెడికల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం**

**ఆసిఫాబాద్ జూన్ 10 ప్రజా జ్యోతి** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ సూచించారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆసిఫాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో సీటు బెల్టు తప్పనిసరి అన్నారు. ఏటా లక్షలాది రోడ్డు ప్రమాదాల్లో యువతే ఎక్కువగా ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. త్రిబుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, మొబైల్



డ్రైవింగ్, రాంగ్ రూట్ వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో ఇటీవల జరిగిన ప్రమాద దృశ్యాలను స్క్రీన్‌పై ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. చివరగా అధికారులు, విద్యార్థులంతా రోడ్డు నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీ చిత్తరంజన్, డీఎస్పీ అశోక్, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రియదర్శిని, ఇన్‌స్పెక్టర్లు బాలాజీ వరప్రసాద్, సతీష్ పాల్గొన్నారు

# ప్రత్యేక వార్డు సభలో సమస్యలపై చర్చ

**వర్షాకాల ముందస్తు చర్యలపై కౌన్సిలర్ జాడి వినోద్ కుమార్ సూచనలు**




**ఆసిఫాబాద్, జూన్ 10 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆసిఫాబాద్ పట్టణంలో ప్రత్యేక వార్డు సభలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మంగళవారం 1వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో కౌన్సిలర్ జాడి వినోద్ కుమార్ ప్రజల సమస్యలను తెలుసుకుని చర్చించారు. సభలో వార్డు ప్రజలు డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సరఫరా తదితర సమస్యలను కౌన్సిలర్ దృష్టికి తీసుకువచ్చారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కౌన్సిలర్ అధికారులకు సూచించారు. డ్రైనేజీల పూడికతీత, లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవడం, దోమలు మరియు అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ చల్లడం వంటి పనులను తక్షణమే ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, సంబంధిత శాఖల అధికారులు, వార్డు ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్‌లో ఘనంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు

**బీసీల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమిస్తున్న నాయకుడు: రూపునర్ రమేష్**



**ఆసిఫాబాద్ జూన్ 10 ప్రజా జ్యోతి** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలను ఆసిఫాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రేమలో గార్డెన్‌లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూపునర్ రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు మామిడి కిరణ్, విద్యార్థి సంఘం అధ్యక్షుడు లోబడే లహు కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో పలువురు బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రూపునర్ రమేష్ మాట్లాడుతూ బీసీల హక్కులు, అభివృద్ధి కోసం గల్లీ నుంచి ఢిల్లీ వరకు నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తూ మూడు దశాబ్దాలుగా బీసీ ఉద్యమ స్ఫూర్తిని రగిలిస్తున్న నాయకుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అని కొనియాడారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల జక్కన్న, రైతు సంఘం అధ్యక్షుడు వైరాగడే మారుతి పటేల్, ప్యాక్స్ వైస్ చైర్మన్ రుకుమ్ ప్రహ్లాద్, మున్నూరు కాపు యూత్ అధ్యక్షుడు గద్దల సురేష్, కోశాధికారి మణికొండ వెంకటేశం, మిట్ట పోషన్న, మిట్ట తిరుపతి, శెండే నాందేవ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సిసి కెమెరాల ద్వారా ప్రమాదాలు, నేరాల నియంత్రణ




మహిళను ఇంటి పెద్దగా గుర్తిస్తూ ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతున్నది

రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



**మంచిర్యాల, 10, జూన్ (ప్రజాజ్యోతి):** సిసి కెమెరాల ఏర్పాటు ద్వారా ప్రమాదాలు, నేరాలను నియంత్రించవచ్చని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం జిల్లాలోని మంచిర్యాల జిల్లా భీమారం మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సి సి కెమెరాలను రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డిసిపి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జైపూర్ ఎ సి పి వెంకటేశ్వర్లు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, ఒక సిసి కెమెరా 100 పోలీసులతో సమానంగా విషయాలను గ్రహిస్తుందని, ప్రతి అంశాన్ని భద్రపరుస్తుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో, నేరాల నియంత్రణలో సి సి కెమెరాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, హెల్మెట్/ సీట్ బెల్ట్ ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవడమే కాకుండా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. రహదారి ప్రమాదాల నియంత్రణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, స్వచ్ఛందంగా నిబంధనలు పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, రక్షణ సూత్రాలు పాటించాలని తెలిపారు. భీమారంలో మాత్రమే కాకుండా చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో సి సి కెమెరాల ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంతకుముందు పోలీస్ స్టేషన్ ఆవరణలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా మొక్కలు నాటారు. మొక్కలు నాటి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలని, మాదకద్రవ్యాల విక్రయం, రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుని యువత భవిష్యత్తును కాపాడేందుకు అందరూ ముందుకు రావాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమానికి రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, డి సి పి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, గ్రామ సర్పంచ్ విజయలక్ష్మిలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం వివిధ వ్యాపార రంగాలలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ క్రమంలో మహిళా సమాఖ్య సభ్యులకు మండలానికి ఒకటి చొప్పున ఆర్ టి సి బస్సులు అందజేయడం జరిగిందని తెలిపారు. వ్యాపార అభివృద్ధి కొరకు వడ్డీ లేని రుణాలు, బ్యాంకు లింకేజీ రుణాలు అందించి తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళను ఇంటి పెద్దగా గుర్తిస్తూ ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని, మొదటి విడతలో చెన్నూర్ నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు కేటాయించడం జరిగిందని, 2వ విడతలో 2వేల ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా ప్రతి ఒక్కరికి సన్న బియ్యం, అర్హులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల మందికి పెన్షన్లు అందించేందుకు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. విద్యావ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా నియోజకవర్గానికి ఒకటి చొప్పున యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను మౌలిక వసతుల సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా యువతకు వివిధ వృత్తి విద్య కోర్సులలో నైపుణ్యాలు పెంపొందించి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజల సంక్షేమం దిశగా చర్యలు తీసుకుంటున్నామని, ఈ క్రమంలో చెన్నూర్ లో 100 పడకల ఆసుపత్రి త్వరలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా చెన్నూర్ నియోజకవర్గంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో త్వరలో స్టేడియం, నర్సింగ్ కాలేజ్ మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని,, ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని, సి సి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వ్యవహరించాలని, పోలీసు శాఖ వారికి సహకరించాలని తెలిపారు. అనంతరం రోడ్డు భద్రత నియమాలపై కార్యక్రమానికి హాజరైన ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని, మైనర్లు వాహనాల నడపకూడదని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పారిశుధ్య కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములై పారిశుధ్య నిర్వహణకు సహకరించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, సన్న బియ్యం, మహిళా సంఘాలకు ఆర్ టి సి బస్సులు అందించడంతో పాటు రైతుల సంక్షేమంలో భాగంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగంగా చేపట్టడం జరిగిందని తెలిపారు. మండలానికి చెందిన 28 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంలో ప్రజల సహకారం అవసరం

మున్సిపల్ చైర్మన్ ఆకాష్ వైస్ చైర్మన్ అహ్మద్



**ఆసిఫాబాద్ జూన్ 10 ప్రజా జ్యోతి** పట్టణాన్ని పరిశుభ్రంగా, పచ్చగా మార్చడం అందరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ అన్నారు. బుధవారం జనకాపూర్ రైతు వేదికలో 1, 13, 14, 15 వార్డుల ప్రత్యేక సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ మున్సిపల్ సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని, ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. తడి, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని, రోడ్లు, డ్రైనేజీల్లో వేయవద్దని సూచించారు.వార్డు సభల్లో వచ్చిన విజ్ఞప్తులను నమోదు చేస్తున్నామని తెలిపారు. వర్షాకాలంలో దోమలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌లు నిర్వహిస్తామని, అన్ని వార్డుల్లో మౌలిక వసతులు త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో కమిషనర్ అంజయ్య, , కౌన్సిలర్లు వినోద్,అబ్దుల్లా విద్యుత్ ఏఈ లక్ష్మీ రాజం, మున్సిపల్ ఏఈ నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కార్డుల పేరుతో వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 10 ,( ప్రజాజ్యోతి ).** జిల్లాలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుతోందని, ఈ కార్డుల పేరుతో ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అక్రిడిటేషన్ కార్డులు ఇప్పిస్తామంటూ కొందరు వ్యక్తులు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇది తీవ్రమైన అంశమని పేర్కొంటూ, ప్రభుత్వం ఉచితంగా జారీ చేసే అక్రిడిటేషన్ కార్డుల కోసం ఎవరికీ ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అక్రిడిటేషన్ కార్డుల కోసం ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే సంబంధిత జిల్లా పౌరసంబంధాల అధికారి (డీపీఆర్వో) కి లేదా నేరుగా తమకు సమాచారం అందించాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, అక్రమాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందజేస్తామని, దళారులను నమ్మి మోసపోవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ఒకే అధికారికి రెండు కీలక బాధ్యతలా!




**మంచిర్యాలరూరల్ జూన్10(ప్రజాజ్యోతి)** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో పరిపాలన తీరు చూస్తుంటే "ఒక్కరే చాలు"వ్యవస్థ మొత్తం నడిపించగలరు"అనే కొత్త సిద్ధాంతాన్ని అమలు చేస్తున్నట్టుగా కనిపిస్తోంది.రెవెన్యూ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఒక అధికారి,అదే సమయంలో డెప్యూటేషన్‌పై మున్సిపల్ మేనేజర్ బాధ్యతలు కూడా నిర్వహిస్తున్నారు.దీంతో అసలు కార్పొరేషన్‌లో మిగతా అధికారుల అవసరం ఏమిటనే వ్యంగ్య వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. రెవెన్యూ వసూళ్లు పెంచడం,బకాయిలు వసూలు చేయడం,ఆదాయ మార్గాలను పర్యవేక్షించడం ఒకవైపు...కార్యాలయ పరిపాలన,సిబ్బంది నిర్వహణ,అభివృద్ధి పనుల సమన్వయం మరోవైపు.ఈ రెండు బాధ్యతలు పూర్తి స్థాయి అధికారుల సమయాన్ని డిమాండ్ చేస్తాయి.కానీ కార్పొరేషన్లో మాత్రం ఒకే అధికారి రెండు విధులు నిర్వహిస్తున్నారు.బహుశా ప్రభుత్వానికి ఆయనలో అసాధారణ పరిపాలనా శక్తులు కనిపించి ఉండొచ్చు!ఖాళీ పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం లేకుండా,ఒకరితోనే రెండు కుర్చీలు నింపేస్తే ప్రభుత్వానికి సౌకర్యమే.కానీ ఆ సౌకర్యం కోసం ప్రజా సేవల నాణ్యతను పణంగా పెట్టడం ఎంతవరకు సమంజసం?అనే ప్రశ్నకు సమాధానం మాత్రం కనిపించడం లేదు.ఒక అధికారి రెండు బాధ్యతలు నిర్వహించడం వల్ల ఫైళ్ల పరిష్కారంలో జాప్యం జరిగితే బాధ్యత ఎవరిది?రెవెన్యూ పనులపై దృష్టి పెడితే పరిపాలన దెబ్బతినదా?పరిపాలనపై దృష్టి పెడితే రెవెన్యూ వసూళ్లు ప్రభావితం కావా?అనే ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది.అధికారాల కేంద్రీకరణ వల్ల పారదర్శకత, జవాబుదారీతనం బలహీనపడే ప్రమాదం ఉందన్న ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి.ఒకే అధికారికి పలు బాధ్యతలు ఉండటం పరిపాలనా సామర్థ్యానికి నిదర్శనమా? లేక సిబ్బంది కొరతను కప్పిపుచ్చే ప్రయత్నమా? అనే సందేహాలు ప్రజల్లో పెరుగుతున్నాయి.మంచిర్యాల ప్రజలు ఇప్పుడు ఒకటే అడుగుతున్నారు."కార్పొరేషన్‌లో నిజంగా అధికారుల కొరత ఉందా?లేక ఒకరినే అన్ని పదవుల్లో కూర్చోబెట్టి 'అంతా బాగానే ఉంది' అని చూపించే ప్రయత్నమా అని జిల్లా కలెక్టర్ ని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మేనేజర్ నియమించాలని కోరుతున్నారు

## 13, 14 తేదీల్లో ఏఐసీడబ్ల్యూఎఫ్ జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాలు

**విజయవంతం చేయాలని సీఐటీయూ పిలుపు**

**మంచిర్యాల,10,జూన్ (ప్రజా జ్యోతి)**స్థ పరిశ్రమ పరిరక్షణ, కార్మికుల హక్కుల సాధన లక్ష్యంగా ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐసీడబ్ల్యూఎఫ్) జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాలను ఈ నెల 13, 14 తేదీల్లో గోదావరిఖని శారదానగర్‌లోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి తెలిపారు. బుధవారం ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 కృషి భవన్ వద్ద ఏఐసీడబ్ల్యూఎఫ్ వర్కింగ్ కమిటీ సభ్యుడు కుంట ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాల ప్రభావంతో బొగ్గు పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లు, భవిష్యత్తులో పరిశ్రమకు సంభవించే నష్టాలపై ఈ సమావేశాల్లో సుదీర్ఘంగా చర్చించనున్నట్లు తెలిపారు.జూలై 1 నుంచి అమలులోకి రావాల్సిన 12వ నూతన వేజ్ బోర్డు సాధనకు చేపట్టాల్సిన ఐక్య పోరాటాల రూపకల్పన, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కొత్త లేబర్ కోడ్‌ల వల్ల కార్మికులకు కలిగే ప్రభావం, ఈ నెల 5న కోల్‌కతాలో జరిగిన జేసీసీ సమావేశంలో జాతీయ సంఘాలతో యాజమాన్యం జరిపిన చర్చల ఫలితాల సమీక్ష, అలాగే సింగరేణి సంస్థకు రావాల్సిన బకాయిలు సకాలంలో అందకపోవడం వల్ల ఏర్పడుతున్న ఆర్థిక ఇబ్బందులు, ఇతర స్థానిక కార్మిక సమస్యలపై సమావేశాల్లో విస్తృతంగా చర్చించనున్నట్లు



తెలిపారు. ఈ ఉన్నతస్థాయి ఈ సమావేశాల్లో సీఐటీయూ వేజ్ బోర్డు సభ్యులతో పాటు కోల్ ఇండియా అనుబంధ సంస్థలైన సీసీఎల్, ఎంసీఎల్, బీసీసీఎల్, ఈసీఎల్, డబ్ల్యూసీఎల్, సీఎంపీడీఐ, ఎస్సీసీఎల్‌ల ప్రధాన కార్యదర్శులు, జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ సమావేశాల్లో తీసుకున్న కీలక నిర్ణయాలు, భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను ఈ నెల 14వ తేదీ సాయంత్రం 4 గంటలకు అధికారికంగా ప్రకటించనున్నట్లు చెప్పారు.

బొగ్గు గని కార్మికులు, మేధావులు, కార్మిక శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై జాతీయ సమావేశాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు సోమారపు వెంకన్న, భూమయ్య, రాంప్రసాద్, వినేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనకు విస్తృత తనిఖీలు



**రామకృష్ణాపూర్,జూన్ 10 (ప్రజా జ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణంలో గంజాయి నిర్మూలనకు పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. గంజాయి సేవిస్తున్నట్లు, విక్రయిస్తున్నట్లు వచ్చిన ముందస్తు సమాచారం ఆధారంగా అనుమానితుల ఇళ్లలో సోదాలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ప్రత్యేక శునక దళాన్ని వినియోగించారు. గంజాయిని ఎక్కడ దాచిపెట్టిన శునక దళం ద్వారా గుర్తించే అవకాశం ఉంటుందని పట్టణ ఎస్ఐ జె. శ్రీధర్ తెలిపారు. గంజాయి సేవించడం లేదా విక్రయించడం మానుకోవాలని, లేనిపక్షంలో చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని పేర్కొన్నారు. ఎక్కడైనా గంజాయి విక్రయాలు లేదా సేవిస్తున్నట్లు సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేసి గంజాయి రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని ప్రజలను కోరారు.

## సంఘ నియమావళి ఉల్లంఘన - సభ్యుడిపై శాశ్వత బహిష్కరణ



**మందమర్రి, జూన్ 10 (ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణ ఆర్ఎంపీ--పీఎంపీ అనుభవ వైద్యుల సంఘానికి చెందిన సభ్యుడు తాటికొండ రవికుమార్‌ను సంఘం నుంచి శాశ్వతంగా బహిష్కరించినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు.సంఘం క్రమశిక్షణా నియమావళిని ఉల్లంఘించడంతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పట్టణ కార్యవర్గ సభ్యులపై అసభ్యకరమైన, అవమానకరమైన పదజాలంతో దూషించి సంఘం ప్రతిష్ఠకు భంగం కలిగించినందున కార్యవర్గం ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.ఇకపై తాటికొండ రవికుమార్‌కు సంఘంతో ఎటువంటి సంబంధం లేదని, సంఘం తరఫున మాట్లాడే లేదా ప్రాతినిధ్యం వహించే అధికారం కూడా లేదని స్పష్టం చేశారు.ఈ మేరకు సంఘ అధ్యక్షుడు గోనె గోవర్ధన్, కార్యదర్శి అడ్డూరి సాంబమూర్తి, రాష్ట్ర కార్యదర్శి గాదాసు శంకరయ్య, గౌరవ అధ్యక్షుడు చింతల పోశం, కట్ల శ్రీనివాస్‌తో పాటు గాజుల శంకర్, ఏ. లక్ష్మణ్, బి. జనార్ధన్, తిప్పని శ్రీనివాస్, ఎండి మతీన్ ఖాన్, ఎస్.ఏ. ఖాన్, గోనె సత్యం, గందం శ్రీనివాస్, కుక్కల శ్రీనివాస్, అరె రాజేశం తదితరులు సంయుక్త ప్రకటనలో తెలిపారు

## 16వ వార్డులో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక



**రామకృష్ణాపూర్,జూన్ 10 (ప్రజా జ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణంలోని 16వ వార్డులో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వార్డు సభ నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గోడిసెల సంధ్యారాణి, వైస్ చైర్‌పర్సన్ మిట్టపల్లి సరిత హాజరయ్యారు. వార్డు ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చైర్‌పర్సన్ తెలిపారు. 16వ వార్డు కౌన్సిలర్ గండమాల కృపానందం (నాని) మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కమిషనర్ మారుతి ప్రసాద్, నాయకులు, అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి: పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా



**మంచిర్యాల, 10,జూన్ (ప్రజా జ్యోతి):**పోలీసు శాఖలో అప్పగించిన బాధ్యతలను అధికారులు సమర్థవంతంగా, నిబద్ధతతో నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు.ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల ఏఆర్ ఎస్ఐలుగా పదోన్నతి పొందిన సలీమ్, కొమురన్నలు బుధవారం పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారి భుజాలపై పదోన్నతి చిహ్నాలను కమిషనర్ అలంకరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పదోన్నతి అనేది మరింత బాధ్యతతో కూడుకున్న అవకాశమని అన్నారు. విధుల్లో ఎల్లప్పుడూ నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేస్తూ శాఖ ప్రతిష్ఠను మరింత పెంచాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ఉన్నతాధికారుల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా విధులు నిర్వహించాలని తెలిపారు.పదోన్నతి పొందిన అధికారులు తమ బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖకు చెందిన పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశాల కొరకు లక్కీడ్రా ద్వారా విద్యార్థుల ఎంపిక





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 10 ,( ప్రజాజ్యోతి ).** జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కార్యక్రమంలో భాగంగా ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య ప్రవేశాల కొరకు విద్యార్థులను బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు అధికారులతో కలిసి లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వెనకబడిన కులాల విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో కార్పొరేట్ విద్యను అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో ఉచిత ప్రవేశ సౌకర్యాన్ని కల్పించిందని అన్నారు. లక్కీ డ్రా లో ఎంపికైన వారికి శు భాకాంక్షలు తెలిపారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరుచు కొని చక్కగా చదువుకొని, ఉన్నతంగా నిలవాలని ఆకాంక్షించారు. లక్కీ డ్రా లో ఎంపిక కాని వారు నిరాశ చెందవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఓ భోజన్న, సహాయ జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి డి. లత, పోషకులు, ఇతర అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్య హక్కు చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి: రాథోడ్ రమేష్

**ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దందాపై చర్యలు తీసుకోవాలి**

**25 శాతం ఉచిత సీట్ల నిబంధన అమలు చేయాలని డిమాండ్**

**విద్యను వ్యాపారంగా మార్చొద్దు: ఎన్‌హెచ్ఆర్‌సీ జిల్లా చైర్మన్**



**ఆసిఫాబాద్ జూన్ 10 ప్రజా జ్యోతి** రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్య హక్కు చట్టం (ఆర్‌టీఈ)ను ప్రభుత్వం కఠినంగా అమలు చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్ఆర్‌సీ) జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్య ప్రతి చిన్నారి ప్రాథమిక హక్కు అయినప్పటికీ ప్రస్తుతం అది వ్యాపార వస్తువుగా మారిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ వేల రూపాయల ఫీజులు, డొనేషన్లు వసూలు చేసి పేద, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని ఆరోపించారు.

విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్లు కల్పించాల్సి ఉన్నప్పటికీ చాలా విద్యాసంస్థలు ఆ నిబంధనను అమలు చేయడం లేదని విమర్శించారు. అధికారులు చూసీ చూడనట్టుగా వ్యవహరించడం వల్లే ప్రైవేట్ విద్యాసంస్థల దందా రోజురోజుకు పెరుగుతోందన్నారు.

ఆకర్షణీయమైన పేర్లతో తల్లిదండ్రులను ఆకట్టుకుంటూ, తగిన అనుమతులు, మౌలిక వసతులు లేకుండానే అనేక పాఠశాలలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. విద్యాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పుస్తకాలు, యూనిఫాంలు, బస్సు ఫీజుల పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని, లేకపోతే జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ మరియు విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని రాథోడ్ రమేష్ విజ్ఞప్తి చేశారు.

# భూపాలపల్లి జీఎం కార్యాలయం ఎదుట ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికుల ధర్నా

**సీఎంపీఎఫ్ వివరాలు వెల్లడించాలి -- పెండింగ్ వేతనాలు, బకాయిలు వెంటనే చెల్లించాలి**




**మంచిర్యాల, 10,జూన్ ( ప్రజా జ్యోతి ):** సింగరేణి అనుబంధ విభాగాల్లో పనిచేస్తున్న తోటమాలి, ప్రైవేట్ సెక్యూరిటీ, సివిక్, నర్సరీ మరియు సులభ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో బుధవారం భూపాలపల్లి జీఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తోటమాలి, ప్రైవేట్ సెక్యూరిటీ, సివిక్ కార్మికుల వేతనాల నుంచి ప్రతి నెలా మినహాయిస్తున్న సీఎంపీఎఫ్ నిధుల వివరాలు గత ఐదేళ్లుగా కార్మికులకు తెలియజేయడం లేదని ఆరోపించారు. కార్మికులకు సీఎంపీఎఫ్ వివరాలను చిట్టీలు లేదా పాస్‌బుక్‌ల రూపంలో అందించడంతో పాటు ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ సెక్యూరిటీ కార్మికులకు కాకీ యూనిఫాం, ఉద్యోగ భద్రత కల్పించాలని, నర్సరీ కార్మికులకు 14 ఫిబ్రవరి 2025 సర్క్యులర్ ప్రకారం సీఎంపీఎఫ్, ఈపీఎఫ్, వేతనాలు, బోనస్, వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. కొత్త టెండర్లు పిలిచి కార్మికులందరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సులభ్ కార్మికులకు రావాల్సిన నాలుగు నెలల వేతనాలు, లాభాల వాటాగా రూ. 5,500 చెల్లించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న వీడీఏ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు, సంక్షేమ సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ ధర్నాలో ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షుడు ఐ. కృష్ణ, రాష్ట్ర నాయకుడు ఈ. నరేష్, సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి. బ్రహ్మానందం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకన్న, నాయకులు తిరుపతి, శ్యామల, రాధా, బద్రి, ఈశ్వరమ్మ, మదనయ్య, నరేష్ రెడ్డి, అన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామసభలో పలు కీలక అంశాలపై చర్చ

**జైపూర్, జూన్ 10: ప్రజా జ్యోతి** గ్రామసభలో పలు కీలక అంశాలపై చర్చ జరిగింది,జైపూర్ మండలంలోని ఇందారం గ్రామపంచాయతీలో సర్పంచ్ మహమ్మద్ ఫయాజుద్దీన్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఓటరు జాబితా సవరణలు, పర్యావరణ పరిరక్షణ, నకిలీ విత్తనాల నివారణ, మహిళల భద్రత, డ్రగ్స్ నియంత్రణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వనమహోత్సవంలో భాగంగా ప్రతి ఇంటికి ఆరు మొక్కలు నాటాలని నిర్ణయించారు. అకాల వర్షాలు, అగ్నిప్రమాదాలు వంటి విపత్తులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని గ్రామసభలో తీర్మానించారు. అలాగే చెత్త వర్గీకరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించి, స్వచ్ఛ గ్రామం కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎల్కటూరి శివ, ప్రత్యేక అధికారి శ్రీపతి బాపూరావు, అదనపు ఎస్సై రామలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



# మత్తు వద్దు పచ్చదనం ముద్దు నినాదంతో మొక్కల నాటకం

**డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని యువతకు పోలీసుల సూచన**

**జైపూర్, జూన్ 10: ప్రజా జ్యోతి** మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు జైపూర్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. బుధవారం జైపూర్ మండలంలోని ముదికుంట గ్రామంలో సీఐ నవీన్, ఎస్ఐ భూమేష్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమంతో పాటు మాస్ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. అటవీ శాఖ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, ప్రజలు, మాజీ గంజాయి వినియోగదారులు పాల్గొనగా యువతకు డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై పోలీసులు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలకు బానిసైతే వ్యక్తిగత జీవితం, కుటుంబ భవిష్యత్తు, ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటాయని వివరించారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, సమాజ సేవ వైపు దృష్టి సారించాలని యువతకు సూచించారు. మత్తు పదార్థాల వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు



తెలియజేయాలని కోరారు. అవగాహన సదస్సు అనంతరం గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై కూడా సందేశం ఇచ్చారు. మత్తు వద్దు --పచ్చదనం ముద్దు" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామస్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జైపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, అటవీ శాఖ అధికారులు, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు. పోలీసులు చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమాన్ని గ్రామస్తులు అభినందించారు.

# రోడ్డు భద్రత, ట్రాఫిక్ క్రమ శిక్ష ణ కు జిల్లా పోలీసు శాఖ వి నూత్న చర్యలు

**రాష్ట్ర డిజిపి సి.వి. ఆనంద్ ఐపీఎస్ చేతుల మీదుగా ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూ ట్, చిల్డ్రన్ పార్క్, ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రారంభం**

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 10,( ప్రజా జ్యోతి)** రోడ్డు భద్రత ట్రాఫిక్ క్రమశిక్షణ కు జిల్లా పోలీసు శాఖ వినూ త్న చర్యలు చేపడుతుందని తెలంగాణ రాష్ట్ర డిజిపి సివి ఆనంద్ స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమా దాల ను తగ్గించడం, ట్రాఫిక్ నియ మాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా జి ల్లా పోలీసు శాఖ చేపట్టిన ప లు అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర డిజిపి సి.వి. ఆనంద్ ఐ పీఎస్ బుధవారం ప్రారంభి చారు. మొదటగా ఆదిలాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ను ప్రారంభించారు. ఈ ఇన్స్టి ట్యూట్ ద్వారా విద్యార్థులు, డ్రైవర్లు, ద్విచక్ర వాహన దా రులు, మైనర్లు, వారి తల్లిదం డ్రులకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా ప్రమాణాలు, ట్రాఫిక్ సైన్ బోర్డుల ప్రాము ఖ్యత పై ప్రత్యేక శిక్షణ అందిం చ నున్నారు. శిక్షణ అనంత రం ట్రాఫిక్ పార్క్‌లో ప్రాక్టికల్ అవగాహన కల్పించే విధంగా ఏర్పాట్లు చేశారు. ఒకేసారి సు మారు 100 మంది శిక్షణ పొం దేలా ఈ కేంద్రాన్ని నిర్మించా రు. ఈ కార్యక్రమం జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు దీర్ఘకాలికంగా దోహద పడ నుంది. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసిన 30 మంది డ్రైవ ర్లకు ప్రశంసా పత్రాలు అంద జేసి అభినందించారు. అనం తరం జిల్లా పోలీసు సి బ్బంది కి నూతనంగా నిర్మించిన పోలీ సు క్వార్టర్స్ ప్రాంగణం లో ఏ ర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్ ను ఆయన ప్రారంభించారు. చిన్నారుల్లో శారీరక దారు ఢ్యం, క్రీడా స్ఫూర్తి పెంపొందిం చే లక్ష్యంతో ఈ పార్క్ ను ఏ ర్పాటు చేసినట్లు తెలిపారు. తదుపరి ఏఆర్ హెడ్‌క్వార్టర్స్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం వద్ద ఏర్పాటు చేసిన కార్ హై డ్రాలిక్స్ వ్యవస్థను ప్రారంభిం చారు. పోలీసు వాహనాల నిర్వహణ, మరమ్మతులు మ రింత సమర్థవంతంగా నిర్వ హించేందుకు ఇది ఉపయోగ పడుతుందని పేర్కొ న్నారు. అలాగే ఆదిలాబాద్ పట్టణం లోని కొమరం భీమ్ చౌర స్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ ను ప్రా రంభించారు. రోడ్డు ప్రమాదా ల నివారణలో ట్రాఫిక్ సిగ్న ల్స్ కీలక పాత్ర పోషిస్తాయని, పట్టణ ప్రజలు ట్రాఫిక్ ని య మ నిబంధనలు తప్పని సరి గా పాటించాలని రాష్ట్ర డిజి పి సూచించారు. ఈ కార్యక్ర మంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్, ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, అదనపు ఎస్పీ (ఆపరేషన్స్) బి. సురేందర్ రావు, మున్సిప ల్ చైర్‌పర్సన్ బండారి అనూ ష, శ్రీకాంత్ రెడ్డి, మల్లెపూల నరసయ్య, ఇతర అధికారు లు, ప్రజాప్రతినిధులు, పోలీ సు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన

**జైపూర్, జూన్ 10: ప్రజా జ్యోతి** ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై పోలీసులు అవగాహన కల్పించారు. బుధవారం జైపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి ఎస్సై బుధవారం ఇందారం, టేకుమట్ల, బెజ్జాల, రామారావుపేట, శెట్‌పల్లి గ్రామాల్లో అరైవ్ అలైవ్ (సురక్షితంగా చేరుకుందాం) రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వాహనాలను అతివేగంగా నడపడం రాంగ్‌సైడ్ డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే ప్రమాదాలను వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగించాలని సూచించారు. అలాగే రక్షణాత్మక డ్రైవింగ్ (డిఫెన్సివ్ డ్రైవింగ్) పద్ధతులను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా




తగ్గించవచ్చని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, జాగ్రత్తగా ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ఎమ్మెల్యే పీఏ జన్మదిన వేడుకలు



**నేరడిగొండ, జూన్ 10 (ప్రజాజ్యోతి)** నేరడిగొండ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పీఏ (పర్సనల్ అసిస్టెంట్) అక్షయ్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే అనిల్ జాదవ్.. బర్త్‌డే బాయ్ అక్షయ్‌తో కేక్ కట్ చేయించి, మిఠాయిలు తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, స్థానిక సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వారంతా అక్షయ్‌కు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శు భాకాంక్షలు అందజేశారు.

# అబ్దుల్లాపూర్ గ్రామ అభివృద్ధికి కోటి 41 లక్షల రూపాయల నిధుల మంజూరు

**ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం స్థానిక సర్పంచ్ దడిగే జయలలిత భోజన్న**



**లోకేశ్వరం జూన్ 10 ( ప్రజా జ్యోతి )** అబ్దుల్లాపూర్ గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ కోటి నలభై ఒక లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించారని అబ్దుల్లాపూర్ సర్పంచ్ దడిగే జయలలిత భోజన్న తెలియజేశారు. ఉపాధి హామీ పథకంలో స్మశాన వాటిక నిర్మాణానికి 25 లక్షల రూపాయల నిధులు, అంబేద్కర్ విగ్రహం నుండి శ్రీ విద్యా స్కూలు వరకు డబుల్ లైన్ సి సి రహదారి నిర్మాణానికి 25 లక్షల రూపాయల నిధులు, శ్రీ విద్య పాఠశాల నుండి వడ్తాల గ్రామం వరకు డబుల్ లైన్ సిసి రోడ్డు నిర్మాణానికి 25 లక్షల రూపాయల నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇంటర్నల్ డ్రైనేజీల నిర్మాణానికి ఎనిమిది లక్షల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆర్ అండ్ బి రహదారికి డ్రైనేజీ నిర్మాణం కోసం 58 లక్షల 36 వేల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఒకేసారి పెద్ద మొత్తంలో కోటి 41 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు సర్పంచ్ కృతజ్ఞతలు చెప్పారు. ఎన్నడు లేని విధంగా కని విని ఎరుగని రీతిలో నిధులు ఇవ్వడం జరిగిందని గ్రామస్తుల తరపున ఆమె ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# చట్టం ఎవరి అబ్బా సొత్తు కాదు. న్యాయం ఎవరి దయాదక్షిణ్యా లపై ఆధారపడదు

భయం కాదు..చట్టమే మీ బలం. రాజకీయ నాయకుల ద్వారానే పనులు జరుగుతా యానేది ఒక అపోహ మాత్రమే

ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవ చేయడానికి నియమించబడిన ప్రజా సేవకులు:

చట్టబద్ధమైన విధులను నిర్వర్తించాల్సిన బాధ్యత కలిగి ఉంటారు:చట్టపరమైన మార్గాలను ఆశ్రయించి న్యాయం పొందాలని సూచన:

మీ హక్కు తెలుసుకోండి, మీ స్వరం వినిపించండి, మీ న్యాయాన్ని సాధించు కోండి, తమ చట్టబద్ధమైన హక్కులను ప్రశ్నించాలని పిలుపు:

రానున్న రోజుల్లో సిర్పూర్.(టి) నియోజకవర్గంలో న్యాయ అవగాహన సదస్సులు:న్యాయవాది జావీద్ అలీ ఖాన్:

**జూన్ 10, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియో జకవర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ పట్టణానికి చెందిన న్యాయవాది జావిద్ అలీ ఖాన్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ.చట్టం ఎవరి అబ్బా సొత్తు కాదు. న్యాయం ఎవరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడదు. రాజకీయ నాయకుల ద్వారానే పనులు జరుగుతాయనేది ఒక అపోహ మాత్రమే. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవ చేయడానికి నియమించబడిన ప్రజాసేవకులు. వారు చట్టబద్ధమైన విధులను నిర్వర్తించాల్సిన బాధ్యత కలిగి ఉంటారని న్యాయవాది జావీద్ అలీ ఖాన్ అన్నారు.ప్రజల పనులు అనవసరంగా ఆలస్యం అయినా, అన్యాయం జరిగినా భయపడాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ కార్యాలయాల్లో మర్యాద పూర్వకంగా, ధైర్యంగా తమ చట్టబద్ధమైన



హక్కులను ప్రశ్నించాలని, అవసరమైతే చట్టపరమైన మార్గాలను ఆశ్రయించి న్యాయం పొందాలని సూచించారు."మీ హక్కు తెలుసుకోండి.మీ స్వరం వినిపించండి"మీ న్యాయా న్ని సాధించుకోండి...భయం కాదు... చట్టమే మీ బలం." అని ఆయన పిలుపునిచ్చారు.ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం, తమ హక్కులు అదేవిధంగా బాధ్యతల గురించి చైతన్యం కల్పించడం కోసం రానున్న రోజుల్లో వివిధ మండలాల్లో న్యాయ అవగాహన సదస్సులు నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు.ఈ సదస్సుల ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలు అనుసరించాల్సిన చట్టపరమైన విధానాలు, అందుబాటులో ఉన్న న్యాయపరమైన పరిష్కారాలు, రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కల్పిస్తామని వెల్లడించారు.ప్రతి పౌరుడు చట్టాన్ని తెలుసుకుని, భయపడ కుండా తన హక్కులను వినియోగించుకోవాలని, న్యాయం కోసం చట్ట బద్ధమైన మార్గాలనే అనుసరించాలని న్యాయవాది జావీద్ అలీ ఖాన్ పిలుపునిచ్చారు.

# సిర్పూర్ పేపర్ మిల్లులో వెరిఫికేషన్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ డిమాండ్

**జూన్ 10 సిర్పూర్ టి నియోజకవర్గ ప్రతినిధి** ప్రజాజ్యోతి:కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని సిర్పూర్ పేపర్ మిల్లులో గుర్తింపు కార్మిక సంఘం వెరిఫికేషన్ ఎన్నికలను తక్షణమే నిర్వహించాలని కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎస్పీఎం గేటు ముందు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షల నేపథ్యం లో ఈరోజు తెలంగాణ రాష్ట్ర, హైదరాబాద్ కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయంలో సిర్పూర్ పేపర్ మిల్లు యాజమాన్యం అదేవిధంగా కార్మిక సంఘాల ప్రతినిధులతో ఉమ్మడి సమావేశం నిర్వహించారు.జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ చంద్రశేఖర్, జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ రాజేంద్ర ప్రసాద్ సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో కార్మిక సంఘాల నాయకులు తమ వాదనలు వినిపించారు. సిర్పూర్ పేపర్ మిల్లులో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించకుండా ఆలస్యం చేయడం సరికాదని, కార్మికుల ప్రజాస్వామ్య హక్కులను గౌరవిస్తూ వెంటనే వెరిఫికేషన్ ఎన్నికలు నిర్వహించాలని కోరారు. అలాగే ఎన్నికల ప్రక్రియకు అడ్డంకిగా ఉన్న కోర్టు కేసును యాజమాన్యం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ద్వారా కార్మికుల మెజారిటీ మద్దతు పొందిన సంఘానికి గుర్తింపు కల్పించడం ద్వారా పరిశ్రమలో సుస్థిర కార్మిక సంబంధాలు నెలకొంటాయని పేర్కొన్నారు. సమావేశంలో సిర్పూర్ పేపర్ మిల్



మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. మల్లికార్జున్, మాజీ కార్మిక శాఖ మంత్రి పెద్దిరెడ్డి, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, జేఏసీ నాయకులు మరియు వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన జే. మల్లికార్జున్, కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం మరియు యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని కోరారు. వెరిఫికేషన్ ఎన్నికల నిర్వహణ విషయంలో స్పష్టమైన నిర్ణయం తీసుకుని కార్మికుల ఆందోళనలకు ముగింపు పలకాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కె. రాజన్న, షబ్బీర్, ముంజం శ్రీనివాస్, గోలం వెంకటేశం, వల్లాల సుభాష్, గోగర్ల రాములు, కల్లూరి శ్రీనివాస్, అంబాల ఓదెలు, రాగులయ్య, కలికోట రమణయ్య, రమేష్, సి. వెంకటేశ్, నగరం గణపతి, రాజేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు రక్షణ చట్టంబి2005, తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రూపొందిం చిన అవగాహన కర పత్రాలను ఇస్గావ్ పోలీస్ స్టేషన్ లో విడుదల చేసినా ఎస్ఐ నరేష్



**జూన్ 10, సిర్పూర్ టి నియోజకవర్గ ప్రతినిధి** ప్రజాజ్యోతి:బి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియో జకవర్గంలోనికాగజ్నగర్ మండలం ఇస్గమ్ పోలీస్ స్టేషన్ నందు సమాచార హక్కు రక్షణ చట్టం 2005 తెలంగాణ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో రూపొందించిన అవగాహన కరపత్రాలను ఎస్ఐ నరేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ ప్రజలలో, ముఖ్యంగా యువతలో సమగ్ర అవగాహన కల్పించే లక్ష్యంతో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ సైబర్ క్రైమ్, డ్రగ్స్ నియంత్రణ, రోడ్ సేఫ్టీ, ప్లాస్టిక్ నివారణ పర్యావరణ పరిరక్షణ, అడవుల సంరక్షణ, భారత రాజ్యాంగ పీఠిక, సమాచార హక్కు చట్టం పై అవగాహన కరపత్రాలతో కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు చట్టాలపై అవగాహనతో వ్యక్తిని బాధ్యతాయుతమైన పౌరుడిగా తీర్చిదిద్దడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వ్యక్తి గత సమాచారం ఎవరికి చెప్పవద్దని, అవగాహన ద్వారానే సైబర్ మోసాలు నివారించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ మండల కమిటీ సభ్యులు గగన్ రాయ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 10 ,( ప్రజాజ్యోతి ).**కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం సీసీ కెమెరాలు పర్యవేక్షణతో మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. సిబ్బంది పటిష్ట అగ్నిమాపక వ్యవస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలన్నారు.ఈ తనిఖీలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రవణ్, మజార్, హైదర్, మహేష్ రెడ్డి, రమేష్, సుశీల్ కుమార్, నరేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ రోడ్డు భద్రతలో నూతన అధ్యాయం

కలెక్టర్ చౌక్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రారంభం



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 10, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ పట్టణంలో పెరు గుతున్న ట్రాఫిక్ సమస్యల నియంత్రణకు, ప్రజల భద్రతకు పెద్దపీట వేస్తూ కలెక్టర్ చౌక్ వద్ద నూతనంగా ఏర్పాటుచే సిన ట్రాఫిక్ సిగ్నల్స్‌ను రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, డీఎస్పీ జీవన్ రెడ్డి, ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్) సురేందర్ రావు, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ బండా రి అనూష, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపుల నర్స య్య తదితర ప్రజా ప్రతినిధులు, వన్ టౌన్ సీఐ సునీల్ కు మార్, ట్రాఫిక్ సీఐ ప్రణయ్ కుమార్, ఎస్సైలు దేవేందర్ రా వుల, మనీష్, పోలీసు అధికారులు మరియు స్థానిక నాయ కులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా డీజీపీగా బాధ్యతల స్వీకరణ అనంతరం తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన సి.వి. ఆనంద్ःని బోరంచు శ్రీకాంత్ రెడ్డి శాలువాతో సన్మానించి, పూల బొకే అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

## వడూర్ లో ఉచిత వైద్య శిబిరం



**నేరడిగొండ, జూన్ 10 ( ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని వడూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బుధవారం '100 రోజుల టీబీ ముక్త భారత్ అభియాన్ 2.0' లో భాగంగా ఉచిత టీబీ ఎక్స్-రే వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఆడెపు శ్రీకాంత్, ఉపసర్పంచ్ ముఖ్య అతిథులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామంలోని ప్రజలకు ఉచితంగా టీబీ వ్యాధి నిర్ధారణ పరీక్షలు (ఎక్స్-రే) నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 55 మందికి పరీక్షలు చేసి, శాంపిల్స్ సేకరించినట్లు ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ( హెచ్ ఈ ఓ) పవార్ రవీందర్, హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్, ఎం.ఎల్.హెచ్.పి మౌనిక, ఎస్.టి.ఎస్ సుధ, టి.బి.హెచ్.వి రవీందర్, ఎక్స్-రే కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ మరియు గ్రామానికి చెందిన ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలి



జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 10 ,( ప్రజాజ్యోతి ).** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్, బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలో ప్రజలకు ప్రభుత్వాసుపత్రుల్లో అందుతున్న వైద్య సేవలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆసుపత్రులు, ఆరోగ్య ఉప కేంద్రాలు సహా అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రైవేట్ కు దీటుగా వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. ప్రభుత్వాసుపత్రుల్లో మంచి వైద్యం అందుతుందన్న నమ్మకం ప్రజల్లో పెంపొందించాలని వివరించారు. ఆసుపత్రుల్లో ఏవైనా మౌళిక సదుపాయాల పనులు, వైద్య పరికరాలు అవసరం ఉన్నాయేమో అని అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో అంటువ్యాధులతో ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున వైద్యులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. చిన్నారులకు టీకాలు నిర్ణీత సమయానుగుణంగా అందివ్వాలన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల పనులు త్వరితగతిన పూర్తి చేసి, వైద్యసేవలకు అందుబాటులోకి తేవాలని తెలిపారు..ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, వైద్యాధికారి రాజేందర్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శారద, డిసిఎహ్ఎస్ కాశీనాథ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిర్పూర్(టి), లక్ష్మం పూర్, వెంకట్రావుపేట్ లో ఎంపీడీఓ, సత్య నారాయణ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ

పాల్గొన్న వివిధ శాఖల సంబంధిత అధికారులు

**జూన్ 10,సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండల కేంద్రంలోని లక్ష్మంపూర్, వెంకటరావుపేట్,సిర్పూర్ (టి) మేజర్ గ్రామ పంచా యతీలో ప్రజా పాలన ప్రత్యేక ప్రణాళిక లో భాగంగా ఎంపీడీఓ,,పి. సత్యనారాయణ అధ్యక్ష తన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. సర్పంచు లు, ఉపసర్పంచ్లు, వార్డు మెంబర్లు, ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి ఎంపీడీఓ,పి. సత్యనారా యణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన బిప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామంలో ప్రతిరోజూ అభివృద్ధి, సంక్షేమం ప్రజా అవగా హన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం నిరంతర కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు.గ్రామ ప్రజల సహకారం, సూచనలు భాగస్వామ్యంతో సిర్పూర్ (టి)లక్ష్మింపూర్,వెంకట్రావు పేట్ లను ఆదర్శ గ్రామలు గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, ఈ లక్ష్య సాధనలో ప్రతి గ్రామస్తు డు భాగస్వామి కావాలని ఆయన కోరారు.గ్రామ సభలో గ్రామాభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామ సమస్యలు మరియు వాటి పరిష్కార మార్గాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామ ప్రజల నుండి వచ్చిన వినతులు, సూచనలను అధికారులు స్వీకరించి వాటి పరిష్కా రానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ,సర్పంచ్ నాగమణి, ఉప సర్పంచ్ ప్రశాంత్, ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్, ఏపీఓ,ఐకెపి సీసీలు,ఏఈ ఆర్డబ్ల్యూఎస్,ఏఈ హెచ్, ఏఈఓ అగ్రికల్చర్, ఎల్ఎం ఎలక్ట్రిసిటీ, ఎమ్మార్వై, ఎస్టి, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ, ఎస్సై సాగర్, ఏఈ మిషన్ భగీరథ,మెడికల్, స్కూల్ హెడ్మాస్టర్లు, అంగన్వాడి టీచర్లు,



ఆశ వర్కర్లు, వార్డ్ మెంబర్లు, ప్రజలు పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ శ్రీ భక్తు రాంచందర్ గారు, ఎంపీడీవో శ్రీ సంతోష్ రెడ్డి గారితో కలిసి అర్హులైన ఐదుగురు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న గృహ నిర్మాణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని త్వరితగతిన ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ గ్రామసభలో వ్యవసాయ, విద్యుత్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని తమ శాఖల ద్వారా అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సేవలు మరియు ప్రజలకు అందుబాటులో ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు అందిస్తూ సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాల విజయవంతమైన అమలుకు ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని వక్తలు పేర్కొన్నారు.

## నిర్మల్ జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్

**స్వాగతం పలికిన జిల్లా అధికారులు.**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 10 ,( ప్రజాజ్యోతి ).**నిర్మల్ జిల్లాకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సి.వి.ఆనంద్ ను, నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో, నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.రాష్ట్ర డిజిపితో పాటుగా ఉమెన్ సేఫ్టీ, సిఐడి, ఏసీబీ డిజిపి చారు సిన్హా, మల్టీ జోన్ ఐజి చంద్ర శేఖర్ లను కూడా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.స్వాగతం పలికిన వారిలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా ఏఎస్పీ సాయికిరణ్ , నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్, ఏఓ యూనస్ అలీ, పోలీసు అధికారులు ఉన్నారు.

## పుట్టినరోజున ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి

**-ఎఫ్ఎస్ఓ గంగారం**





**నేరడిగొండ, జూన్ 10 (ప్రజా జ్యోతి):**మండలంలోని బోరిగాం గ్రామంలో 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక వారోత్సవాలు' ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా గ్రామ సర్పంచ్ రాథోడ్ వినేష్ ఆధ్వర్యంలో బుధవారం అటవీ శాఖ అధికారులతో కలిసి గ్రామంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు ఎఫ్ఎస్ఓ గంగారం, ఎఫ్బీఓలు ( సచిన్, రాంకుమార్, స్వాతి పాల్గొని సర్పంచ్‌తో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం అటవీ శాఖ అధికారి (ఎఫ్ఎస్ఓ) గంగారం మాట్లాడుతూ.. మొక్కల పెంపకం ప్రాధాన్యతను, వాటి వల్ల పర్యావరణానికి జరిగే మేలును గ్రామ ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు సందర్భంగా కనీసం రెండు మొక్కలు నాటాలని, అవి పెరిగి పెద్దవై భావితరాలకు ఎంతో ఉపయోగపడతాయని పిలుపునిచ్చారు. పచ్చదనాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యతని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు.

# గంజాయి నిర్మూలన, రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెరగాలి

**తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ ఐపీఎస్**

**తోషం గ్రామసభలో పాల్గొన్న రాష్ట్ర డీజీపీ**





**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 10, (ప్రజా జ్యోతి)**యువత మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా, రోడ్డు ప్రమాదాల నివారణకు కలిసికట్టుగా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర డిజిపి బి.వి ఆనంద్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలోని గుడి హత్నూర్ మండలం తోషం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో డీజీపీ సి.వి. ఆనంద్ ఐపీఎస్ పాల్గొన్నారు.గ్రామ సభ ప్రారంభానికి ముందు ఆదివాసి సంస్కృతి, సంప్రదా యాల ప్రకారం గ్రామ పెద్దలు, గ్రామస్తులు డీజీపీకి ఘన స్వా గతం పలికారు. అనంతరం కొమరం భీం విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుస్సాడి కళాకారులు సంప్రదాయ నృత్య ప్రదర్శనలతో అతిథులను ఆహ్వానిస్తూ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు, ఆదివాసీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. యువత గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాలు వ్యక్తిగత జీవితాలతో పాటు కుటుంబాలు, సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపు తాయని తెలిపారు. యువత విద్య, క్రీడలు, ఉపాధి అవకాశాలపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ సందర్భంగా 30 మంది ఆటో డ్రైవర్లకు ప్రమాద సమయంలో ఉపయోగపడే ప్రథమ చికిత్స కిట్లను పంపిణీ చేశారు. ప్రమాదాల సమయంలో రక్తస్రావాన్ని నియంత్రించి ప్రాణాలను కాపాడడంలో ఈ కిట్లు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అదేవిధంగా తోషం, తోషం తాండా, రాగాపూర్, బోర్రమద్ది, పూనగూడ, తోయిగూడ గ్రామాలకు చెందిన ఆదివాసి యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షిస్తూ ఐదు వాలీబాల్ కిట్లను అందజే శారు.ఈగ్రామసభలో పాల్గొన్న సుమారు 200 మంది ప్రజల కు హెల్మెట్లను పంపిణీ చేసి, హెల్మెట్ ప్రాణ రక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. అలాగే కార్లలో ప్రయాణిం చే సమయంలో సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. అరైవ్ అలైవ్ కార్యక్ర మంలో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో ప్రతిభ కనబరిచిన మహిళలకు ప్రథ మ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. రోడ్డు భద్రతపై కుటుంబ స భ్యుల్లో అవగాహన కల్పించడంలో మహిళల పాత్ర కీలక మని, వాహనాలు నడిపే వారు హెల్మెట్లు ధరించేలా ప్రోత్సహించాలని సూచించారు. యువతలో డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలనే సదుద్దేశంతో నిర్వహించిన డ్రైవింగ్ లైసెన్స్ మేళాలో పాల్గొన్న 75 మంది యువతకు లర్నింగ్ లైసెన్సు లను అందజేశారు. ప్రతి వాహనదారుడు చెల్లుబాటు అ య్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. గతంలో లొంగిపోయిన ముగ్గు రు మావోయిస్టులకు ఇళ్ల ప ట్టాలను అందజేశారు. ఈ కా ర్యక్రమంలో మల్టీజోన్-1 ఐజీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి ఐపీ ఎ స్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐ ఏ ఎస్, జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపీఎస్, అదనపు ఎ స్పీ (అడ్మిన్) పి. మౌనిక ఐపీ ఎస్, ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, ప్రజలు, ఇతర అధికారులు పాల్గొ న్నారు.

# సోనాల మండల కేంద్రంలో టీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ



**సోనాల, జూన్ 10 ( ప్రజాజ్యోతి ):**బోథ్ నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ , మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఆధ్వర్యంలో సోనాల మండల కేంద్రంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా టిఆర్ఎస్ పార్టీ జెండాను మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఆవిష్కరించి పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను గుర్తు చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీ ఆవిర్భావం నుంచి తెలంగాణ ప్రజల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తోందని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం, ప్రజల సంక్షేమం కోసం పార్టీ చేసిన కృషిని ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ జెండా కేవలం ఒక గుర్తు మాత్రమే కాదని, అది తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి ప్రతీక అని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను గ్రామ స్థాయిలో మరింత విస్తృతంగా నిర్వహించాలని, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. టీఆర్ఎస్ పార్టీ ఆశయాలను ప్రతి ఇంటికి చేరవేసి ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ రామయి సదానందం,సచిన్, భోజన్న, రంజిత్, శ్రీకాంత్, రాథోడ్ సూర్యప్రకాష్, గంగారెడ్డి, గణేష్, గంగాధర్, వినీత్, సురేందర్, కపిల్, రోహిదాస్, సుధాకర్, దిలీప్, మరియు యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువగా పోలీసింగ్ ఉండాలి

**డీజీపీ సి.వి. ఆనంద్ ఐపీఎస్ నార్కోటిక్స్, మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు కృషి చేయాలి**

**నేరాల నియంత్రణ, పరిశోధన, సైబర్ నేరాల లో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించు కోవాలి**

**ట్రాఫిక్ సమస్యల నివారణ, సీసీటీఎన్ఎస్ నవీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**నిజాయితీతో వ్యవహరిస్తూ పోలీసు వ్యవస్థ పేరు నిలబెట్టే లా విధుల నిర్వహణ చేపట్టాలి**

**ప్రజలకు నిజాయితీగా సేవ చే యడం ద్వారా వచ్చే సంతృప్తి ఎంతో గొప్పది ఆదిలాబాద్ పోలీసుల పని తీరును అభినందించిన డిజిపి**






**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 10 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర డీజీపీ సి. వి. ఆనంద్ ఐపీఎస్ జిల్లా ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ సమావేశం హాలులో జిల్లా పోలీసు అధి కారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు శాఖ పనితీ రు, ఆస్తి సంబంధిత నేరాలు, నేరాల నివారణ చర్యలు, సైబర్ నేరాల నియంత్రణ, పెట్రో లింగ్ వ్యవస్థ, రోడ్డు ప్రమాదాల నివారణ, గంజాయి, మాద కద్రవ్యాల నియంత్రణ వంటి అంశాలపై సమగ్రంగా సమీ క్షించారు. మాదకద్రవ్యాలని ర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, భవిష్యత్తు తరాలను రక్షించేందుకు పాఠశాలలు, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులు, యువతలో అవగాహన పెంచేందుకు యాంటీ నార్కోటిక్స్ అండ్ సేఫ్టీ క్లబ్‌ల ను ఏర్పాటు చేసి క్రమం తప్ప కుండా కార్యక్రమాలు నిర్వ హించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాలలో గంజాయి సాగు, నిల్వలను గుర్తించేందుకు డ్రోన్లను వినియోగించాలని, నార్కోటిక్ జాగిలాలతో తరచూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. మా దకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆ దేశించారు. సైబర్ నేరాలనియం త్రణకు నూతన సాంకే తిక పరిజ్ఞానాన్ని వినియోగిం చుకోవాలని, ప్రజలకు అవగాహన కల్పిస్తూ సైబర్ మోసాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. పోలీసు వ్యవస్థ 24 గంటలు అప్రమత్తంగా, ప్రజలకు అందుబాటులో ఉండే వ్యవస్థ అని పేర్కొన్న డీజీపీ, ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు ఎలాంటి ఇతర కార్యక్రమాలు నిర్వహించకుండా అధికారులు తమ కార్యాలయాలలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆసమయంలో ప్రజలు, పోలీసు సిబ్బంది వినతులు, సమస్యలను స్వీకరించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా నేరాల ఛేదనలో పోలీసు జాగిలాల సేవలను సమర్థవంతంగా వినియోగించాలని, నిందితుల గుర్తింపు, కీలక ఆధారాల సేక రణలో వాటి పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్లలో సీసీటీఎన్ఎస్ వివరాలను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ, పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. నేరాల దర్యా ప్తు, నేరస్తుల గుర్తింపు, సమాచార సేకరణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమ ర్థవంతంగా వినియోగించు కోవాలని తెలిపారు. అన్ని బం దోబస్తు విధుల్లో లాఠీలను త ప్పనిసరిగా వినియోగించాల ని, విధుల నిర్వాహణలో అప్ర మత్తత, క్రమశిక్షణ పాటించా లని సూచించారు. పోలీసు వ్యవస్థకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా ని జాయితీ తో విధులు నిర్వహించాలని, ప్రజల ధన, మాన, ప్రాణరక్షణ కోసం నిరంతరం కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆదిలాబాద్ జిల్లా పోలీసుల పనితీరును అభినందిస్తూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ, సీ ఐడీ, ఏసీబీ డీజీ చారు సిన్హా ఐపీఎస్, నార్కోటిక్స్ ఇన్‌చార్జ్ సందీప్ శాండిల్య, మల్టీజోన్- 1 ఐజీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్, అదనపు ఎస్పీ (అడ్మిన్) పి. మౌనిక ఐపీఎస్, ఉట్నూర్ ఏఎస్పీ రు త్విక్ సాయి కొట్టే ఐపీఎస్, ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవ న్ రెడ్డి, పట్టణ సీఐ బి. సునీల్ కుమార్, ఇతర పోలీసు అధికారులు, ఎస్‌హెచ్‌వోలు, పోలీ సు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటాలి

**-ఎఫ్ఆర్వో కవిత**

**బోథ్, జూన్ 10 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటాలని అటవీశాఖ బోథ్ రేంజ్ అధికారి కవిత అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక భాగంగా బుధవారం బోథ్ మండలం కౌట- బి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ ఆధ్వర్యంలో అటవీ శాఖ సౌజన్యంతో మొక్కలను నాటారు. అనంతరం అటవీ శాఖ రేంజ్ అధికారి కవిత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. అటవీ సంపదను, వన్యప్రాణులను కాపాడడం ద్వారా ప్రకృతి సమతుల్యతను పరిరక్షించవచ్చని తెలిపారు. ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని సూచించారు. వన్యప్రాణులను వేటాడడం చట్టరీత్యా నేరమని అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎఫ్ఆర్ఓ హెచ్చరించారు. అటవీ, వన్యప్రాణి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఆమె అన్నారు. అలాగే వన్యప్రాణుల సంరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ, భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత



వాతావరణాన్ని అందించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తోడ్పాటును అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షుడు ఓరుగంటి స్వామి, ఉప సర్పంచ్ ఇట్టేడి రమణ రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పిడుగు అశోక్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీరామ్ , ప్రకాష్ , అటవి వేధికారులు వసంత్, నాగారావు, బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ సభ్యులు వెండి పృథ్వీ, అబ్దుల్ రావుఫ్, రమణ గౌడ్ , సోమేష్,రాజు సబీర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర డీజీపీ, జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం




**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూన్ 10 ,( ప్రజాజ్యోతి ).**తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సి.వి.ఆనంద్, ఈరోజు నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలోజిల్లా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, సైబర్ నేరాల నివారణ, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజల నుండి వచ్చే ప్రతి ఫిర్యాదును స్వీకరించి, వాటిపై సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీసు సేవలు ప్రజలు గుర్తుంచుకునే విధంగా, ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచేలా అందించాలని తెలిపారు.ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర డీజీపీ సి.వి.ఆనంద్ తో పాటు,ఉమెన్ సేఫ్టీ, సిఐడి, ఏసీబీ డిజిపి చారు సిన్హా, మల్టీ జోన్ ఐజి చంద్ర శేఖర్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, జిల్లా పోలీసు అధికారులు ఉన్నారు.

## మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ బీజేపీ కుట్ర

**బోథ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్**

**ఉపాధ్యక్షులు గుడాల అనీష్ కుమార్**



**సోనాల, జూన్ 10 ( ప్రజాజ్యోతి ):**బీజేపీ ఒక్కొక్క కుట్ర చేస్తూ దేశంలో ప్రజస్వమ్యాన్ని ఖూనీ చేస్తుందని, మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించిన సంఘటన బీజేపీ రాజకీయ కుట్రలకు పరాకాష్ట అని, ఈ అప్రజాస్వామిక చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు గుడాల అనిష్ తెలియచేసారు.ఓట్ల ను తొలగించడం.. దొంగ ఓట్లను నమోదు చేయడం, ప్రజా ప్రతినిధులను అక్రమంగా చేర్చుకోవడం లాంటివి బీజేపీ రాజకీయాల్లో సాధారణ భాగమయ్యాయని అన్నారు.ఎన్నికల కమిషన్ బీజేపీ అనుబంధ సంఘంగా పని చేస్తుందని, మొన్నటి వరకు ఓట్ చోరీ చేసిన బీజేపీ, ఇప్పుడు ఏకంగా సీట్ చోరీ చేస్తోందని మండిపడ్డారు.అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఇది తీవ్ర ఆందోళనకు గురి చేస్తుందని, ప్రజాస్వామ్య వాదులు, రాజ్యాంగ వాదులు దీనిపై తీవ్రంగా స్పందించాలని, మేధావులు మౌనం వహిస్తే ప్రజాస్వామ్యానికే పెద్ద ముప్పని, బీజేపీ చేసే రాజకీయ కుట్రలు ప్రజలు గమనిస్తున్నారని బీజేపీ, ఎన్నికల కమిషన్ పై యూత్ కాంగ్రెస్ న్యాయ పోరాటం చేస్తామనీ తెలియచేసారు.

# రోడ్డు భద్రత, ట్రాఫిక్ క్రమశిక్షణకు జిల్లా పోలీసు శాఖ వినూత్న చర్యలు





రాష్ట్ర డిజిపి సి.వి. ఆనంద్ ఐపీఎస్ చేతుల మీదుగా ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూ ట్, చిల్డ్రన్ పార్క్, ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రారంభం

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 10,( ప్రజా జ్యోతి)**రోడ్డు భద్రత ట్రాఫిక్ క్రమశిక్షణ కు జిల్లా పోలీసు శాఖ వినూ త్న చర్యలు చేపడుతుందని తెలంగాణ రాష్ట్ర డిజిపి సివి ఆనంద్ స్పష్టం చేశారు.జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమా దాల ను తగ్గించడం, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర డిజిపి సి.వి. ఆనంద్ ఐ పీఎస్ బుధవారం ప్రారంభించారు.మొదటగా ఆదిలాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌ను ప్రారంభించారు. ఈ ఇన్స్టి ట్యూట్ ద్వారా విద్యార్థులు, డ్రైవర్లు, ద్విచక్ర వాహన దా రులు, మైనర్లు, వారి తల్లిదం డ్రులకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా ప్రమాణాలు, ట్రాఫిక్ సైన్ బోర్డుల ప్రాము ఖ్యత పై ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. శిక్షణ అనంత రం ట్రాఫిక్ పార్క్‌లో ప్రాక్టికల్ అవగాహన కల్పించే విధంగా ఏర్పాట్లు చేశారు. ఒకేసారి సుమారు 100 మంది శిక్షణ పొందేలా ఈ కేంద్రాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమం జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు దీర్ఘకాలికంగా దోహద పడ నుంది. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసిన 30 మంది డ్రైవర్లకు ప్రశంసా పత్రాలు అంద జేసి అభినందించారు. అనం తరం జిల్లా పోలీసు సిబ్బంది కి నూతనంగా నిర్మించిన పోలీ సు క్వార్టర్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్ ను ఆయన ప్రారంభించారు. చిన్నారుల్లో శారీరక దారుఢ్యం, క్రీడా స్ఫూర్తి పెంపొందించే లక్ష్యంతో ఈ పార్క్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తదుపరి ఏఆర్ హెడ్‌క్వార్టర్స్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం వద్ద ఏర్పాటు చేసిన కార్ హైడ్రాలిక్స్ వ్యవస్థను ప్రారంభించారు. పోలీసు వాహనాల నిర్వహణ, మరమ్మతులు మరింత సమర్థవంతంగా నిర్వ హించేందుకు ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అలాగే ఆదిలాబాద్ పట్టణం లోని కొమరం భీమ్ చౌర స్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ ను ప్రా రంభించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ట్రాఫిక్ సిగ్న ల్స్ కీలక పాత్ర పోషిస్తాయని, పట్టణ ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని రాష్ట్ర డిజి పి సూచించారు. ఈ కార్యక్ర మంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్, ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, అదనపు ఎస్పీ (ఆపరేషన్స్) బి. సురేందర్ రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, శ్రీకాంత్ రెడ్డి, మల్లెపూల నరసయ్య, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ రోడ్డు భద్రతలో నూతన అధ్యాయం

కలెక్టర్ చౌక్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రారంభం



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 10, (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలని యంత్రణకు మరియు ప్రజల భద్రతకు పెద్దపీట వేస్తూ కలెక్టర్ చౌక్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్‌ను రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ బుధ వారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్రతిష్టా త్మక కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆదిలాబాద్ ఎమ్మె ల్యే పాయల్ శంకర్, డీఎస్పీ జీవన్ రెడ్డి, ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, అడిషన ల్ ఎస్పీ (ఆపరేషన్స్) సురేంద ర్ రావు, ఆదిలాబాద్ మార్కె ట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీ కాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లె పూల నర్సయ్య తదితర ప్రజా ప్రతినిధులు, వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్, ట్రాఫిక్ సీఐ ప్రణయ్ కుమార్, ఎస్సైలు దే వేందర్ రావుల, మనీష్, పోలీసు అధికారులు స్థానిక నా యకు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీగా బాధ్యతల స్వీకరణ అనంతరం తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన సి.వి. ఆనంద్‌ని ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి శాలువాతో సన్మానించి, పూల బొకే అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

## అదిలాబాద్ జిల్లా నూతన డిఎం అండ్ హెచ్ ఓ గా సాధ న పదవి బాధ్యతలు

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 10, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా నూతన వై ద్య ఆరోగ్య శాఖాధికారిగా డా. సాధన బాధ్యతలు చేప ట్టారు. ఈ మేరకు బుధవారం క్యాంప్ కార్యాలయంలో ఎ మ్మెల్యే పాయల్ శంకర్ ని ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆ మెకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ సేవలు, ప్రభుత్వా ఆస్పత్రుల లో సేవలపై చర్చించారు. ప్రజ లకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయా లని సూచించారు. వర్షా కా లంలో సీజనల్ వ్యాధులు ప్ర బలకుండా



తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగా హన కల్పించాలన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఆడే గజేందర్



**నేరడిగొండ జూన్ 10( ప్రజాజ్యోతి):** నేరడిగొండ మండలంలోని తేజాపూర్ గ్రామానికి చెందిన చాకలి అర్జున్ సతీమణి ఇటీవలే మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి నివాసానికి వెళ్లి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఆయన వెంట బోథ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఏలేటి మోహన్ రెడ్డి, మాజీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అనుపట్ల సంజీవ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, తేజపూర్ గ్రామ వార్డు మెంబర్లు మౌలానా, రమేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎండీ సద్దాం, విలాస్, శేఖర్, లింగన్న, సంతోష్ మరియు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## లకంపూర్ లో ఘనంగా 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' వారోత్సవాలు




**నేరడిగొండ, జూన్ 10 (ప్రజా జ్యోతి):**మండలంలోని లకంపూర్ జి గ్రామంలో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' వారోత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. ప్రజా పాలన – గ్రామ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కలిసి గ్రామ పరిసర ప్రాంతాల్లో మరియు స్థానిక ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో పెద్ద ఎత్తున మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అటవీ శాఖ అధికారి (ఎఫ్ఆర్ఓ) రాథోడ్ సరిత, గ్రామ సర్పంచ్ సిడమకి సుజాత గంగాధర్‌తో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ రాథోడ్ సరిత మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణకు, మానవ మనుగడకు మొక్కలు ఎంతో అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కల వల్ల కలిగే ఉపయోగాలను ఆమె గ్రామ ప్రజలకు వివరించి, పచ్చదనం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.గ్రామ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ఈ వారోత్సవాల కార్యక్రమంలో ఉపసర్పంచ్, అటవీ శాఖ సిబ్బంది, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో థిమెటిక్ ట్రైబల్ యోగ

**పాడేరు :** ఈనెల 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ముందస్తుగా పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో థిమెటిక్ ట్రైబల్ యోగ నేడు అనగా11వ తేది గురువారం ఉదయం 6 గంటలకు 500 మందితో యోగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నిషాంతి . టి ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ రేపు నిర్వహించబోయే యోగా కార్యక్రమానికి పాడేరు ఐటిడిఏ పివిటిజి ఏపీవో వెంకటేశ్వరరావు నోడల్ అధికారిగా వ్యవహరిస్తారన్నారు. యోగా కార్యక్రమంలో 500 మందికి తక్కువ కాకుండా పాల్గొనే విధంగా ఏర్పాట్లు చూడాలన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు యోగా కార్యక్రమంలో నిర్వాహకులు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. యోగ కార్యక్రమాలు నిర్వహించే ప్రాంతాలలో మౌలిక వసతులు ఏర్పాట్లు, మ్యాట్లు, యోగాసనాలు వేయడానికి సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారందరికీ తాగునీటి సదుపాయం, అవసరమైతే ఓఆర్ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాలన్నారు. అందరూ విధిగా కామన్ యోగా ప్రోటోకాల్ పాటించాలన్నారు. స్కూల్, కాలేజ్ విద్యార్థులు, ఎన్ సిసి , ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు.ప్రజాప్రతినిధులు , ప్రముఖులను, స్వాతంత్ర్య సమరయోధులను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలన్నారు.

## ఊరూరా ఘనంగా కవ్వంపల్లి జన్మదిన వేడుకలు

**కరీంనగర్ :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టీపీసీసీ)ఎస్సీ సెల్ చైర్మన్, రాష్ట్ర డాక్టర్స్ సెల్ సలహాదారు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు బుధవారం జిల్లా నియోజకవర్గ వ్యాప్తంగా ఊరూర ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బర్త్ డే కేకులను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.మానకొండూర్ లో...మానకొండూర్ మండల కేంద్రంలోనే కాకుండా కొండపలకల, గంగిపల్లి,వన్నారం, గట్టుదుద్దెనపల్లి,చెంజర్ల, ,నిజాయితీ గూడెం, పెద్దూరుపల్లి,ఖాదరగూడెం ,వన్నారం, రంగపేట, కెల్లేడు, మద్దికుంట, వేగురవెల్లి, ఊటూరు,పచ్చునూరు,వెల్ది, సదాశివపల్లి తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కేకులు కట్ చేశారు.బాణసంచా కాల్చారు. మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రామిడి తిరుపతి, గొల్లెన కుమార్, బుర్ర శ్రీధర్, రామడుగు హరీశ్, దూలం దేవేంద్ర, తాళ్లపల్లి నరేష్, మడుపు ప్రేమ్ కుమార్, ఇర్ఫాన్, కోంద్ర సురేష్, వరాలచారి, జేడి శ్యామ్, బుర్ర శ్రీకాంత్,కనకం కుమార్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, ఏఎంసీ,సింగిల్ విండో డైరెక్టర్లు, పార్టీ

## డీజీపీని కలిసిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 10, (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ పర్యటనకు బు దవారం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పో లీస్ (డీజీపీ) సి.వి. ఆనంద్ ని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయ ల్ శంకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే డీజీపీ సి.వి. ఆనంద్ కి హృదయపూర్వక అభినంద నలు తెలియజేసి, శుభాకాంక్ష లు తెలిపారు. జిల్లా శాంతి భ ద్రతల పరిరక్షణ, పోలీసు శా ఖ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై డీజీపీతో ఎమ్మెల్యే సంక్షిప్తంగా చర్చించారు. జిల్లా ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందించేందు కు పోలీసు శాఖ చేపడుతున్న కార్యక్రమాలకు తమ పూర్తి స హకారం ఉంటుందని ఎమ్మె ల్యే తెలిపారు.

# నిబంధనలకు నీళ్లు

**నల్గొండ :** ఏదైనా పరిశ్రమలకు అనుమతులు రావాలంటే ఖచ్చితంగా ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సిందే. అయితే కొన్ని పరిశ్రమలు అనుమతులు వచ్చిన తర్వాత ఆ నిబంధనలకు నీళ్ళొదులుతూ తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ కేవలం లాభాల కోసం నడుపుతుంటారు. సరిగ్గా ఇదే విధానం నేడు జిల్లాలోని మేళ్లచెరువులో మైహోమ్ (మహా) సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం అవలంబిస్తున్నట్లు తెలుస్తుందిపర్యావరణ, మైనింగ్ నిబంధనల మేరకే తమ సంస్థ పనిచేస్తుందని చెప్పుకునే యాజమాన్యం అక్రమాలకు పాల్పడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. వాస్తవికంగా సున్నపురాయి మైనింగ్ కోసం ప్రభుత్వ భూమిని లీజుకు తీసుకొన్న మైహోమ్ సిమెంట్స్ పరిశ్రమ ఏకంగా మైనింగ్ లీజు భూమిలో ప్రైవేట్ రైల్వే లైన్ నిర్మించుకుందనేధి స్థానికులందరూ చర్చించుకుంటున్న మాట. ఇంతటితోనే ఆగకుండా మైనింగ్ లీజు భూమిని కబ్జా చేసి భారీ నిర్మాణాలకు పాల్పడుతున్నారనే అభియోగాలు ఉన్నాయి. అక్రమంగా క్రయ, విక్రయాలు జరుపుతున్నట్లు స్థానికుల ద్వారానే తెలుస్తుంది .చెట్టు పేరు చెప్పి కాయలు అమ్మిన చందంగా మైహోం సిమెంట్ సంస్థ పేరు చెప్పి కొందరు భూకబ్జాదారులు మైహోమ్ సిమెంట్స్ మైనింగ్ లీజు భూమిని విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారనీ కొందరు స్థానికుల ద్వారా తెలుస్తుంది. ప్రస్తుత టెక్నాలజీ ప్రకారం మైనింగ్ భూమిలో నిబంధనలకు మించి సెంటు భూమి కబ్జా చేసిన చర్యలు దిగుతున్న ప్రభుత్వాలు మైహోమ్ సిమెంట్స్ పరిశ్రమ యాజమాన్యం ఏకంగా ప్రైవేట్ రైల్వే లైన్ నిర్మించినా అడ్డుకోకపోగా భూకబ్జాలను ప్రోత్సహిస్తున్నారంటూ అటు కేంద్ర, ఇటు రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.మేళ్లచెరువు మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 874లో 567 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమిలోనే 30ఎకరాల్లో తాసిల్దార్ ఆఫీస్, పోలీస్ స్టేషన్, ఎంపిడిఓ ఆఫీస్, జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ సహా ఎస్సీ కాలనీ ఇండ్లు ఉన్నాయి. ఇదే సర్వే నెంబర్ గల భూమిలో 141.644 హెక్టార్ల భూమిని సున్నపురాయి మైనింగ్ కోసం మైహోమ్ సిమెంట్ పరిశ్రమకు 1983లో ప్రభుత్వం లీజుకు ఇచ్చింది. అప్పటి దేవి సిమెంట్స్ పర్యావరణ అనుమతులు తీసుకొని కేంద్ర ప్రభుత్వ అనుమతుల మేరకు మైనింగ్ కార్యకలాపాలు మాత్రమే నిర్వహిస్తుంది. ఇటీవల 2023లో మైహోమ్ సిమెంట్స్ పర్యావరణ అనుమతులను రెన్యువల్ చేసుకుంది. షరతులతో కూడిన అనుమతులను పర్యావరణ శాఖ జారీ చేసింది.కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పు శాఖ జారీ చేసిన పర్యావరణ అనుమతులకు విరుద్ధంగా మైహోం సిమెంట్స్ పరిశ్రమ మైనింగ్ భూమిలో రైల్వే లైన్ నిర్మాణం చేపట్టిందనేధి అందరికి కనిపిస్తున్న విషయమే. మైనింగ్ లీజు అగ్రిమెంట్ ప్రకారం భూమిని మైనింగ్ కోసమే వినియోగించాలి. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన పర్యావరణ అనుమతులు విరుద్ధంగా ఎటువంటి నిర్మాణాలు, ఇతర కార్యకలాపాలు చేపట్టరాదు. ఒకవేళ ఏమైనా నిర్మాణాలు, ఇతర కార్యక్రమాలు చేపట్టినా ఖచ్చితంగా పర్యావరణ శాఖ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ మైహోమ్ సిమెంట్ పరిశ్రమ పర్యావరణ , మైనింగ్ శాఖ కళ్లుగప్పి ఏకంగా ప్రైవేట్ రైల్వే ట్రాక్ నిర్మించుకుందనేది స్థానికంగా పెద్ద ఎత్తున వినిపిస్తున్న విమర్శ.2009లో ఈ మైనింగ్ భూమిని అనుకొని ప్రభుత్వం రైల్వేలైన్ నిర్మించింది. ప్రభుత్వం నిర్మించిన రైల్వేలైన్ కింద మైహోమ్ సిమెంట్స్ మైనింగ్ భూమి కొంతమేర కోల్పోయింది. మైహోమ్ సిమెంట్స్ సైతం మైనింగ్ భూమిలో ఏకంగా తమ అవసరార్థం రైల్వే లైన్ నిర్మించింది. ఇది కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ జారీచేసిన ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ నిబంధనలకు విరుద్ధంగా ఏర్పరచారనేది ప్రధాన అభియోగం. ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ పత్రంలో కేంద్ర ప్రభుత్వం విధించిన నిబంధన ప్రకారం మాత్రమే మైనింగ్ నిర్వహించాల్సి ఉన్నా అందుకు భిన్నంగా మైహోమ్ సిమెంట్స్ వ్యవహరిస్తుందనీ కొందరు బాహాటంగానే విమర్శిస్తున్నారు.మై హోమ్ సిమెంట్స్ తమ కంపెనీ అవసరార్థం రైల్వే ట్రాక్ నిర్మించుకోవాల్సి వస్తే తన సొంత భూమిలో నిర్మించుకోవాల్సి ఉన్న నిబంధనలకు విరుద్ధంగా సున్నపురాయి మైనింగ్ కోసం కేటాయించిన భూమిలో పర్యావరణాన్ని అనుమతులకు విరుద్ధంగా రైల్వే ట్రాక్ నిర్మించిందనీ ప్రధానంగా వినిపిస్తున్న విమర్శ. ఈ మైనింగ్ భూమి కాకుండా సర్వేనెంబర్ 1057లోని పట్టా భూముల్లో రైల్వే ట్రాక్, లోడింగ్ అన్లోడింగ్ పాయింట్ నిర్మించినప్పటికీ కనీసం గ్రామపంచాయతీ నుండి కూడా ఎటువంటి అనుమతులు తీసుకోలేదనేధి కొందరు స్థానికుల వాదన. .2015లో నిర్మించిన ఈ రైల్వే లోడింగ్ పాయింట్ కి ఇప్పటివరకు కనీసం ఇటువంటి పన్నులు కూడా చెల్లించలేదని విశ్వసనీయంగా తెలిసింది. ఈ రైల్వే ట్రాక్, లోడింగ్ పాయింట్ 12 హెక్టార్లలో మైహోమ్ సిమెంట్ నిర్మించగా, రైల్వే ట్రాక్ కోసం 6 హెక్టార్ల మైనింగ్ లీజు భూమిని వాడుకున్నట్లు తెలిసింది.ఆరు నెలలకు ఒకసారి సున్నపురాయి మైనింగ్ కోసం మైహోమ్ సిమెంట్స్ పర్యావరణ అనుమతులు కొనసాగిస్తుండగా, అదేవిధంగా ఎప్పటికప్పుడు మైనింగ్ కార్యకలాపాలపై ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ కేంద్ర ప్రభుత్వ సంస్థ లెక్కలు కడుతున్నప్పటికీ మైనింగ్ భూమిలో మైహోమ్ సిమెంట్ నిర్మించిన రైల్వేట్రాక్ పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. బహిరంగంగా పర్యావరణ అనుమతులకు ఉల్లంఘించినప్పటికీ పర్యావరణ శాఖ ఇటువైపున కన్నెత్తి చూడదంలేదు అని పలువురు విమర్శిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కనుసన్నల్లో నడిచే సున్నపురాయి మైనింగ్ పై మిన్ను కుండటం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అక్రమ నిర్మాణపై విచారణ జరిపి మైహోం సంస్థ పై చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.